



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 29 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 214 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలంగాణలో రాజకీయ కలకలం

- **ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు**
- **జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ**

హైదరాబాద్,అక్టోబర్28( అక్షరంన్యూస్)

జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్



### 400కుపైగా విమానాలకు

# బాంబు బెదిరింపులు

- **అప్రమత్తమైన జాతీయ దర్యాప్తు సంస్థ**

న్యూఢిల్లీ, అక్టోబర్ 28అక్షరంన్యూస్)

దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం

➤ మిగతా 2వ పేజిలో..

### వచ్చే ఏడాది నుంచి

# జనాభా లెక్కలు షురూ

- **2026 కొనసాగనున్న ప్రక్రియ**
- **చివరిసారిగా 2011లో లెక్కలు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 అక్షరంన్యూస్)

దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను



నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని

➤ మిగతా 2వ పేజిలో..

# దీపావళికి ముందే గాలిలో తగ్గిన నాణ్యత

**వ్యర్థాల దహనాలతో పెరిగిన కాలుష్యం**

న్యూఢిల్లీ, అక్టోబర్ 28అక్షరంన్యూస్)

: దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగులబెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది.

సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే

➤ మిగతా 2వ పేజిలో..

# విజయవంతంగా ఐరన్ ఛాలెంజ్ పూర్తి

**మెచ్చుకున్న ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, అక్టోబర్ 28అక్షరంన్యూస్)

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య.. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఐరన్‌మ్యాన్ 70.3 ఛాలెంజ్‌లో ట్రయథ్లాన్ ఉంటుంది. గోవాలో ఈ కాంపిటీషన్ జరిగింది. దీంట్లో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగు ఉంటుంది. ఐరన్‌మ్యాన్



ఛాలెంజ్‌లో పాల్గొన్న వాళ్లు మొత్తం

➤ మిగతా 2వ పేజిలో..



# 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28 అక్షరంన్యూస్)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం

➤ మిగతా 2వ పేజిలో..

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- **జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ**
- **విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి**
- **తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్**
- **కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు**

➤ మిగతా 2వ పేజిలో..



# మంత్రి పొంటులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు

2

# నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

- **అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు**
- **చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత**
- **అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం**

హైదరాబాద్,అక్టోబర్ 28( అక్షరంన్యూస్)

నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు

➤ మిగతా 2వ పేజిలో..



# ఉచిత సిలిండర్లతో 7లక్షల మందికి లబ్ధి

- **పథకం కోసం గ్యాస్ కంపెనీలకు 900 కోట్లు చెల్లింపు**
- **పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

గుంటూరు,అక్టోబర్ 28అక్షరంన్యూస్))

ఉచిత సిలిండర్లతో 7లక్షల మందికి లబ్ధి చేకూరనుందని, పథకం కోసం గ్యాస్ కంపెనీలకు 900 కోట్లు చెల్లింపు చేశామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో తొలిసారి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు వివరించారు. జిల్లాకు రావాల్సిన నిధులపై చర్చించామని చెప్పారు. దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీకి సంబంధించిన విషయంపై చర్చించినట్లు తెలిపారు. ఏడు లక్షల

➤ మిగతా 2వ పేజిలో..

# 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

➢ మొదటి పేజీ తరువాయి

తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్28(అక్షరం న్యూస్.

జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బావమ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బావమ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసుఓలో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే

మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బావమ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

## మంత్రి పొంటులేటికి సీఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్,అక్టోబర్28(అక్షరం న్యూస్.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.

## నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

➢ మొదటి పేజీ తరువాయి

అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి

మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు. ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. నా నోట మాట రాలేదు. నా మనసు అమితానందంతో నిండిదిపోయింది. ఆ రోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్ షా, చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటి నుంచి ఆ మాటలు రావడం అంటే ఎంత పెద్ద విషయమో కదా. ఆయన మాటలు నన్ను ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవని చిరంజీవి చెప్పారు. నేను 1990లో హిందీలో తొలి సినిమా (ప్రతిబంధ్) చేసినప్పుడు అమితాబ్‌కు చూపించాను. ఆయన సినిమా చూస్తున్నంతసేపూ చాలా ఆందోళనగా ఉన్నాను. ఆయనకు నచ్చుతుందో లేదో అని అనుకుంటూ ఉన్నా. సినిమా అయ్యాక ఆయన వచ్చి 'శక్తివంతమైన నటన నీది, సమాజానికి అవసరమైన సినిమా ఇది' అని మెచ్చుకున్నారు. ఆ మాటలు నాకు ఎంతో శక్తినిచ్చాయి. ఆ సమయంలో నేను పిల్లాడిని అయిపోయి ఆయన మాటలకు సంతోషించాను. నా కెరీర్ ప్రారంభం నుంచి ఆయన నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆయన 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లినప్పుడు, మా ఇంట్లో శుభకార్యాలకు వచ్చినప్పుడు ఆయన నాపై ఎంతో ప్రేమ చూపిస్తారని తెలిపారు. 'సైరా'లో నా గురువు పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఎలా సంప్రదించాలా? అని సినిమా టీమ్ ఆలోచిస్తుండగా.. నేను ఆయనకు ఓ మెసేజ్ చేశాను. ఆయన నుంచి రిప్లయ్ రాకపోతే అక్కడితో ఆ ప్రయత్నం ఆపేద్దాం అనుకున్నాను. కానీ ఆయన వెంటనే రెస్పాండ్ అయ్యారు. దాంతో నేను సినిమాలో పాత్ర కోసం చెప్పాను. సినిమాలో మీరు నాకు గురువుగా నటించాలి అని కోరాను. దానికి ఆయన 'నేను చేస్తాను' అని చెప్పారు. మీ కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అని అడిగాను. దానికి ఆయన 'నా గురించి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కర్లేదు. నేను నా గురించి చూసుకుంటాను' అని చెప్పారు. అదీ ఆయన గొప్పతనం. సినిమా ఆఖరి రోజు 'ఫార్మాలిటీస్' (పారితోషికం) గురించి మొహమాటపడుతూ అడిగాను. దానికి ఆయన 'ఫార్మాలిటీస్ ఏమీ అక్కర్లేదు. నువ్వు నా స్నేహితుడివి. నీ మీద ప్రేమాభిమానాలతో ఈ సినిమా చేస్తున్నాను. నన్ను ఇన్‌సల్ట్ చేయొద్దు' అని అన్నారు. అది ఆయన నా మీద చూపించే అభిమానం అని 'సైరా' రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరంజీవి. అమితాబ్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. అందరి ముందు నా మనసు లోతుల్లోంచి చెబుతున్న మాటలు ఇవి. నేను మీకు ఏమి తిరిగి ఇవ్వగలను. మీకు ధన్యవాదాలు చెప్పడం తప్ప. మీకు ఆ దేవుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

## ఉచిత సిలిండర్లతో 7లక్షల మందికి లబ్ధి

➢ మొదటి పేజీ తరువాయి

మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. 29 నుంచి లబ్ధిదారులు బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. రూ. 900 కోట్లు ముందుగానే గ్యాస్ కంపెనీలకు చెల్లించనున్నామని తెలిపారు. రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. అధికారులు, రాజకీయ నాయకులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో కీలకమైన జిల్లా గుంటూరు అని చెప్పారు. సర్వతోముఖాభివృద్ధి చేసే విధంగా సమీక్షా చేశామని అన్నారు. ఏ ఏ అంశాలపై దృష్టి సారించాలనే వాటిపై సమీక్ష చేశామని చెప్పారు. అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కూడా చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కాలువల ఆధునికీకరణపై ఎమ్మెల్యేలతో సమీక్షా చేశామని. నిధుల సమీకరణపై త్వరలోనే శుభవార్త చెబుతామని అన్నారు. సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రమని. వీటిని అభివృద్ధి చేసిన తర్వాత మెయింటనెన్స్ కోసం ఛార్జీలు వసూలు చేయాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. సీ ప్లేన్‌ను వచ్చే నెల 9 నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. నాలుగు బీచ్‌ల్లో వీటిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం త్వరలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అవినీతికి పరాకాష్ట రుషికొండ భవనాలని ఆరోపించారు. వాటిని ఏవిధంగా ఉపయోగించాలన్న అంశంపై సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని అన్నారు. శాఖల మధ్య సమన్వయం కోసం సీఎం చంద్రబాబు సబ్ కమిటీ వేశారని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## ఎఎన్నార్‌తో సరితూగడం ఎవరికైఆన కష్టమే

### అక్కినేని అవార్డు ప్రదానోత్సవంలో అమితాబ్

హైదరాబాద్,అక్టోబర్ 28(అక్షరం న్యూస్.

భారతీయ సినిమాకు సేవల విషయంలో ఏఎన్నార్‌తో సరితూగడం ఎవరికైనా కష్టమే అని అమితాబ్ బచ్చన్ అన్నారు. అన్నపూర్ణ స్టూడియోలో సోమవారం నిర్వహించిన 'ఏఎన్నార్ జాతీయ అవార్డు' వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2024గానూ చిరంజీవి కి

ఆయన పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం అక్కినేని కుటుంబం, చిరంజీవిని కొనియాడారు.'తెలుగు సినిమానే కాకుండా మొత్తం సినీ ఇండస్ట్రీలో ఏఎన్నార్ సత్తా చాటారు. తన నటనతో ఎంతోమందికి వినోదం పంచారు. ఏఎన్నార్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు నాగార్జున, ఆయన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు అని పేర్కొన్నారు. నా కుమారులు.. నా కుమారులైనంత మాత్రాన నా వారసులు కాలేరు. ఎవరైతే నా వారసులవుతారో.. వారే నా కుమారులవుతారు అంటూ తన తండ్రి హరివంశ్‌రాయ్ బచ్చన్ రాసిన ఓ కవితను ప్రస్తావిస్తూ.. ఏఎన్నార్ విషయంలో నాగార్జున, ఆయన కుటుంబం దీన్ని నిరూపించిందన్నారు.

## తెలంగాణలో రాజకీయ కలకలం

➢ మొదటి పేజీ తరువాయి

భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్దాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్‌ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్‌ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్‌ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇళ్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్‌ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

## 400కుపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

➢ మొదటి పేజీ తరువాయి

కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. 'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

➢ మొదటి పేజీ తరువాయి

పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఎ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

## దీపావళికి ముందే గాలిలో తగ్గిన నాణ్యత

➢ మొదటి పేజీ తరువాయి

దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

## విజయవంతంగా ఐరన్ ఛాలెంజ్ పూర్తి

➢ మొదటి పేజీ తరువాయి

113 కిలోమీటర్లు అంటే 70.3 మైళ్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ట్రయథ్లాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తొలి పార్లమెంటేరియన్‌గా తేజస్వి సూర్య రికార్డు సృష్టించారు. ఎంపీ తేజస్వి ఫీట్ పట్ల ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్ చేపట్టేందుకు ఫిట్ ఇండియా ఉద్యమమే ప్రేరణగా నిలిచిందన్నారు. ఎంపీ తేజస్వి అద్భుతమైన ఫీట్‌ను అందుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. తేజస్వి అనేక మంది యువతకు ఫిట్‌నెస్‌లో ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఫిట్‌నెస్ కోసం గత నాలుగు నెలల నుంచి తీవ్రంగా శిక్షణ తీసుకున్నట్లు ఎంపీ సూర్య తెలిపారు.

## సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా మహాసభలో నూతన కార్యదర్శిగా ఎం రామాచారి ఎన్నిక




జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

. సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా 2వ మహాసభలు ఎన్టీపీసీ మేడిపల్లి రోడ్ ఏ ఆర్ ఆర్ గార్డెన్లో సోమవారం నాంసాని శంకర్ అధ్యక్షతన జరిగాయి.గత 3 గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాలు , ఇళ్ల స్థల కోసం జరిగిన భూ పోరాటం సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగింది.ముఖ్య అతిథులుగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వక్తలుగా జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు,మహేశ్వరి, వి. కుమార స్వామి పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీ కార్యదర్శిగా ఎం.రామాచారి,కమిటిసభ్యులుగా నాంశాని శంకర్,గిట్ల లక్ష్మారెడ్డి, ఎన్. భిక్షపతి, పి నాగలక్ష్మి,కాదాసి మల్లేష్,తుంగ పిండి మల్లేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.స్థానిక సమస్యల పై తీర్మానాలు చేయడం జరిగింది.1) ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి స్థానిక పరిశ్రమల్లో పనిచేస్తున్న అసంఘటితన కార్మికులకు వైద్య సౌకర్యం కల్పించాలి 2) రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని బి కేటగిరి ప్రాంతంగా ప్రకటించి కాంట్రాక్టుకాములకు బి కేటగిరి వేతనాలు వర్తింప చేయాలి 3) ఎన్ టి పి సి తెలంగాణ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను, కాంట్రాక్టర్లు మారిన కార్మికుల్ని తొలగించకుండా యధావిధిగా కొనసాగించాలి. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల నుండి ఆర్థిక దోపిడీకి పాల్పడే కాంట్రాక్టర్లపై జిల్లా అధికారులు ఎన్టిపిసి యాజమాన్యం పోలీసు అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలి 4) ఎన్ టి పి సి నంబర్ టు గెటవద్ద గతంలో లాటి చార్జ్ జరిగిన సందర్భంగా ముగ్గురు సి ఐ టి యు నాయకులు పై ఇతర నాయకులపై ఎన్టిపిసి యజమాన్యం అక్రమంగా పెట్టిన కేసులు బేసిరెత్తుగా ఉపసంహరించుకోవాలి.5) ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కనులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలి 60 సంవత్సరాల పైబడిన కార్మికులను తొలగించకుండా యధావిధిగా కొనసాగించాలి 6) ఎన్ టి పి సి ఏరియాలో ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల స్కీం వర్తింపజేసి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి. మౌలిక వసతులు కల్పించాలి. 7) ఎన్టిపిసి రామగుండం ఏరియా డివిజన్లో పెండింగ్లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు నిర్మించాలి మిషన్ భగీరథ వాటర్ అందించాలి.8) మెడిపల్లి సెంటర్ నుండి మేడిపల్లి వరకు చెడిపోయిన సెంట్రల్ లైటింగ్ బాగు చేసి వెలిగించాలి.9) రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరగకుండా బి పవర్ హౌస్ గడ్డ నుండి గంగా నగర వరకు ఫ్లై ఓవర్ నిర్మించాలి మరియు ప్రమాదలనివారణకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి . స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని మహాసభ తీర్మానించింది ఈ సభలో నాయకులు. కే రాజ్ కుమార్ డి రాఘవరెడ్డి శాఖా కార్యదర్శులు ముత్తునూరు సంపత్ ,సిహెచ్ పుష్ప, నాగమణి, వి. గీతాంజలి,శివ, శాఖ కార్యదర్శులు శ్రీ వెన్నెల శ్రీనివాస్ రెడ్డి షౌకత్ ఆలీ, పిట్టల సంతోష్ మరియు పి.శ్రీనివాస్ రెడ్డి, ఏం సాంబయ్య, పాల్గొన్నారు.

## ఎన్టిపిసి టౌన్షిప్ లో బిజెపి సభ్యత్వ నమోదు



జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజెపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రామగుండం సభ్యత్వ నమోదు ప్రవాసి గొట్టిముక్కల సురేష్ హాజరయ్యారు.ఎన్టీపీసీ మండలంలోని పర్మనెంట్ టౌన్షిప్ లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న ఒక మహా శక్తి అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు చేరువ చేయడమే మా లక్ష్యం అన్నారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి అని తెలియజేసారు..

ప్రజలలో పార్టీపై నమ్మకం, విశ్వాసం పెరుగుతోందని, ఈ కార్యక్రమానికి యువత, మహిళలు, పెద్దలు భారీగా స్పందించినట్లు తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం రామగుండం పరిధిలోని అన్ని గ్రామాల్లో విజయవంతంగా కొనసాగుతుందని, స్థానిక నాయకుల సహకారంతో కార్యక్రమం మరింత విస్తృతంగా జరగనుందని తెలిపారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు క్యాతం వెంకటరమణ, సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి రామన్న,జక్కన బాలు,ఓదెల సుమంత్ పటేల్,శ్రావణ్,సంతోష్,నాంపల్లి వెంకటేష్,సాయికృష్ణ మరియు బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలి



. ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -28 అక్షరం న్యూస్బీ

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ 8 ఇతర సమస్యలపై 8 మొత్తం 16 దరఖాస్తు లు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మంథని గ్రామంలో సమగ్ర దంత, రక్తహీనత



జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్ టి పి సి రామగుండం, రోహిణి ఫౌండేషన్ సహకారంతో, ప్రాజెక్ట్ ఐరన్, హెల్తీ చైల్డ్ ఆధ్వర్యంలో సోమవారం మంథని గ్రామంలో డెంటల్, ఎనీమియా %ం% క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐటీ పరిశ్రమలు, వాణిజ్యం %ం% శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, పెదపల్లి అదనపు కలెక్టర్ %ం%, ఎన్ టి పి స ఎగ్జిక్టివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఎన్టిపిసి మొదటి యూనిట్ 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎన్టిపిసి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. మరిన్ని పేద ప్రజల కోసం ముమ్మరమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన శరీరం యొక్క ప్రాముఖ్యతపై ఉద్ఘాటించారు ఎన్టిపిసి దాని వివిధ సి ఎస్ ఆర్ కార్యకలాపాలతో రాబోయే తరానికి సాధికారత %ం% ఉద్ధరణను కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు.గత సంవత్సరం, ఎన్టీపీసీ రోహిణి ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఓరల్ హెల్త్ క్యాంపెయిన్ను ప్రారంభించింది, ఇది 50 కంటే ఎక్కువ పాఠశాలల్లోని 10,000 మంది నిరుపేద బాలికల విద్యార్థులకు అత్యుత్తమ-నాణ్యత దంత సంరక్షణను అందించింది, ఫలితంగా మెరుగైన ఆరోగ్య ఫలితాలు వచ్చాయి.ఇది ఆరు నెలల హెల్త్ అసెస్మెంట్ మరియు ఫాలో అప్ క్యాంప్, 12000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఈ చొరవ నుండి ప్రయోజనం పొందుతారు. ఇది జిల్లా పరిపాలన ద్వారా నిర్వహించబడింది, ఎన్టీపీసీ రామగుండం ద్వారా నిధులు సమకూర్చబడింది, సి ఎస్ ఆర్ సి డి అమలు భాగస్వామి రోహిణి ఫౌండేషన్. విద్య: తరగతి గది నిర్మాణం, ఫర్నిచర్ సదుపాయం మరియు డిజిటల్ తరగతి గదుల ద్వారా 78,781 మంది విద్యార్థులకు ప్రయోజనం.ఆరోగ్యం: ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు మరియు మొబైల్ హెల్త్ క్యాంపులతో సహా వైద్య సదుపాయాలతో 105 గ్రామాల నుండి 155,500 మంది వ్యక్తులకు మద్దతునిస్తున్నారు.

## ఇసుక లారీ ఢీకొని మహిళ మృతి

పెద్దపల్లి ప్రతినిధి :అక్టోబర్28 అక్షరం న్యూస్బీ

ఇసుక లారీ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో ఈరోజు మధ్యాహ్నం చోటు చేసుకుంది,తెలిసిన వివరాల ప్రకారం మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం శైలజ తన భర్త పిల్లలతో మంథని కి వచ్చి పని ముగించుకుని తిరిగి స్వగ్రామమైన అడవి సోమనపల్లికి వెళ్తుండగా ఎర్రగండి సమీపంలో అడవి సోమనపల్లి నుండి హైదరాబాదుకు ఇసుకను తరలిస్తున్న లారీ వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది,దీంతో సెగ్గెం శైలజ అనే మహిళ సంఘటన స్థలం లోనే మృతి చెందగా ఆమె భర్త పిల్లలకు తీవ్ర గాయాల య్యాయి. సంఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ తరలింపు



...పేరుకే పెద్దపల్లి జిల్లా... అభివృద్ధి చెందుతుంది రామగుండం ప్రాంతం ..

...కలెక్టరేట్లో పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఉండాలని బిజెపి నాయకులు కలెక్టర్ కి వినతి

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రామగుండంకు తరలిపోయిందని పేరుకే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి చెందుతుంది రామగుండం ప్రాంతం అని మండిపడ్డారు బిజెపి నాయకులు పెద్దపల్లి జిల్లా నూతనంగా ఏర్పడిన తర్వాత అభివృద్ధికి నోచుకోవడం లేదని అప్పుడున్నటువంటి కలెక్టర్ అలుగు వర్షిణి పెద్దపల్లి పట్టణం అభివృద్ధి చెందాలని పెద్దపెల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా జీవో విడుదల చేసి రామగుండం ప్రాంతానికి తరలిపోయే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేసిందని ఇప్పటికే పెద్దపల్లి జిల్లా ఏర్పడినప్పటి నుండి పెద్దపల్లి పట్టణం అభివృద్ధిలో చాలా వెనుకబడిందని లేఖలో పేర్కొన్నారు మన జిల్లాకు రావలసిన పెద్దపల్లిలో ఉండాల్సిన కమిషనరేట్ రామగుండంకే వెళ్ళిందని 500 పడకల ఆసుపత్రి కూడా రామగుండం ప్రాంతానికి వెళ్ళిందని ఇప్పుడు పెద్దపల్లి పట్టణానికి దక్కాల్సిన పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రామగుండం ప్రాంతానికి వెళ్లిపోవడం చాలా బాధాకరం సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా పెద్దపెల్లి కలెక్టరేట్లోనే ఉండాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పల్లె సదానందం పరుస సమ్మయ్య మోర మనోహర్ మూలుగురి రాజా వీర్ కొప్పుల శ్రీనివాస్ పురుషోత్తమ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు.



మండల వ్యాప్తంగా సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు, అభిమానులు...

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / బూర్గంపాడు / అక్టోబర్-28/ అక్షరం న్యూస్ /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు మండల వ్యాప్తంగా సమాచార,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.అనంతరం బూర్గంపాడు, సారపాక గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో కేక్ కట్టింగ్ చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాకు ఏడు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ అవార్డులు



అవార్డులు ప్రదానం చేసిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ అక్టోబర్.28/ అక్షరం కలెక్టరేట్ న్యూస్ బీ ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు సౌకర్యాలను గుర్తించడంతోపాటు సమాజంలో ప్రభుత్వ ఆసుపత్రుల విశ్వసనీయతను మెరుగుపరచడం కోసం ఆరోగ్య మరియు కుటుంబ మంత్రిత్వశాఖనేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ ను ప్రారంభించింది . నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ ను పాటించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏడు వెల్నెస్ సెంటర్లకు అవార్డులు ప్రధానం చేసింది .ఈ అవార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ వెల్నెస్ సెంటర్లకు అందించారు. ఇందులో కొత్తగూడెం పట్టణ పరిధిలోని సుజాతనగర్ పి.హెచ్.సి పరిధిలోని వెల్నెస్ సెటర్లైన సింగభూపాలెం మరియు ఓల్డ్ అంజనాపురం అలాగే ఎంపీ బంజార పి.హెచ్.సి పరిధిలోని టేకుల చేరు మరియు రేగల్ల పి.హెచ్.సి పరిధిలో వెల్నెస్ సెంటర్లు సీతారాం పురం, చాతకొండ మరియు దుమ్ముగూడెం పి. హెచ్.సి పరిధిలోని మారాయి గూడెం మరియు పాల్వంచ సి.హెచ్.సి లు ఉన్నాయి. వీటికి సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్ రైట్స్, ఇన్పుట్లు, సపోర్ట్ సర్వీసెస్, క్లినికల్ కేర్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్ మరియు అవుట్కమ్ల లాంటి వైద్య నిర్వహణను నూరు శాతం పూర్తి చేసినందుకు వీటికి అవార్డులు దక్కాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం.హెచ్.ఓ డా. భాస్కర్ నాయక్, ఆపత్రుల సమనవ్వయ కర్త డా. రవి బాబు, డా.స్పందన, డా .బాలాజీ, డిప్యూటీ డెమో. ఫైజ్ మోహిఉద్దీన్, ఏం. ఎల్. హెచ్ పిస్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బండ తండాకు ఆర్టీసీ బస్సు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 28: జనగామ నుండి రఘునాథపల్లి మీదుగా బండ తండాకు ఆర్టీసీ బస్సును జనగామ డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ డిపో మేనేజర్ స్వాతి ఆదేశాల మేరకు జనగామ నుండి రఘునాథపల్లి, ఖిలాషాపూర్, మండలబండతండా, ఆంధ్రతండా, బండ తండా వరకు ఆర్టీసీ బస్సును పున: ప్రారంభిస్తున్నట్లు, ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కుర్ర సురేందర్, మీన్యా నాయక్, ప్రవీణ్ కుమార్, కనకయ్య, బాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సురేం దర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజనరేందర్, భాస్కర్, గుగులోతు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు...

భద్రాద్రికొత్తగూడెం,పినపాక,అక్టోబర్28(అక్షరంన్యూస్): తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను



సోమవారం బయ్యారం క్రాస్ రోడ్డులో మంత్రి పొంగిలేటి వీరాభిమాని ఉడుముల రవీందర్ రెడ్డి, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం ఘనంగా నిర్వహించారు. బయ్యారం క్రాస్ రోడ్డు నుండి సీతంపేట శివాలయానికి డీజేతో బయలుదేరి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొంగులేటి 59వ జన్మదిన వేడుకల సందర్భంగా 59 కిలోల కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వీరాభిమాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యావత్ గర్వించదగ్గ నాయకుడు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అని అన్నారు.ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజల కష్టాలన్నీ తన కష్టాలుగా భావించి ప్రజలకు, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని తెలిపారు. తను నమ్ముకున్న వారి కోసం ఎంతటి కష్టమైనా పడతారని తెలిపారు. ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల లక్ష్మారెడ్డి, కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొర్స ఆనంద్, మాజీ సర్పంచులు తొలేం కళ్యాణి, కొర్స కృష్ణంరాజు, మాజీ ఉప సర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు, కస్తూరి లింగయ్య, గట్టయ్య, కృష్ణ, బండారు సాంబయ్య, మల్లయ్య, పడిగ వీరబాబు, నవీతి శ్రీను పినపాక మండల కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు మొదలైన వారు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లతో ఈ.పీ.ఎఫ్. అధికారుల సమావేశం.



కార్మికుల బెనిఫిట్స్ పై అవగాహన.

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 28, అక్షరం న్యూస్.

కార్మికులకు ప్రభుత్వం ద్వారా లభించే పలు ప్రయోజనాలను జిల్లా నోడల్,తో పాటు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఏనుగు మోహన్ రెడ్డి, డీ.కే రావు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం రావు, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, కార్మికు లకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కార్మికులకు కలిగే పలు ప్రయోజనాలను వివరించారు. ప్రతి కార్మికులు తమ ఈ.పి.ఎఫ్, ఈ ఎస్.ఐ.కలిగి ఉండాలని తద్వారా భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిధి ఆప్కే నికత్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం తిరుపతిరెడ్డి, మిల్లర్లు జైపాల్ రెడ్డి, వినుపాల ప్రకాష్ రావు, కొమురవెల్లి రాములు, కొమురవెల్లి శ్రీకాంత్, పల్ల వాసు, రైస్ మిల్లర్లు లేబర్లు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



-మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సాగర్ రెడ్డి

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 28 అక్షరం న్యూస్: తెలంగాణ సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సాగర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 250 గజాల ఇంటి స్థలం స్థలం కేటాయించాలని సాంస్కృతిక కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కాల్వ శ్రీరాం పూర్ మండల ప్రధాన కార్యదర్శి కాసార్ల సాగర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జనగామ రవి, శ్రీరాంపూర్ మహిళా మండల అధ్యక్షురాలు బుర్ర స్వరూప, పాలకాని కనుకయ్య, ఉయ్యాల ఓదెలు. నల్ల కొండిల్ల రాజేశం పాల్గొన్నారు.

## మదర్ తెరిసా లో ఇకనుండి సాయంత్రం తరగతులు

పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్‌బీ

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకి బీటెక్ ఈవినింగ్ కళాశాలకు అనుమతి.

ప్రకటనలో తెలిపిన కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ ఎడవల్లి నవత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ తమ కళాశాలకు 2024 25 సంవత్సరమునకు గాను బీటెక్ మెకానికల్ బ్రాంచ్ లో ఈవినింగ్ కళాశాలకు అనుమతి లభించినట్లు తెలిపారు ఏఐసిటిఇ , జేఎన్టీయూ హైదరాబాద్ వారు కళాశాలకు అనుమతి ఇచ్చినట్టు తెలిపారు డిప్లమా మెకానికల్ చదివి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగం చేస్తున్న వారు నవంబర్ 7వ తారీఖున జైఎన్టీయూహెచ్ హైదరాబాద్లో పూర్తి సర్టిఫికెట్లు మరియు పనిచేస్తున్న కంపెనీ అనుమతి పత్రంతో కౌన్సిలింగ్ కి హాజరు కావాలని తెలిపారు ఈ అవకాశాన్ని ఈ ప్రాంతంలో ఉద్యోగం చేస్తున్న వారు ఉపయోగించుకొని తమ ఉద్యోగ పురోగతికి ప్రమోషన్ల కోసము ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవచ్చు.

## రాజ్య పురస్కార్ కి అర్హత సాధించిన గాయత్రి విద్యానికేతన్ గైడ్స్ విద్యార్థినులు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ స్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గోదావరిఖని లో వారం రోజుల పాటు నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గైడ్స్ జి.వెన్నెల జె. సాత్విక 8వ తరగతి జి. శ్రీజ బి. శ్రీ హర్ష, అదీబా 7వ తరగతి విద్యార్తులు పాల్గొని తమ ప్రతిభను చూపి రాజ్య పురస్కార్ కి అర్హత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ విద్యార్థినులను గైడ్ కెప్టెన్ స్రవంతి లను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లలలో సమాజ సేవ చేయాలనే ఒక గొప్ప ఆలోచనని కలిగిస్తూ తమ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థులలో సేవా భావాన్ని పెంపొందిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు.

## తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం.



జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్ లో తెలంగాణ సీనియర్ ఆల్ సీనియర్ సిటిజెన్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సుప్రభాత్ టౌన్ షిప్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ సమావేశం యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి టాస్కా(తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి,ఘట్ కేసర్ మండల అధ్యక్షులు తోట రంగయ్య ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సమావేశంలో పలువురు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలైన పెన్షన్ పెంపు, హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న సింగరేణి రిటైర్డ్ కార్మికులకు అన్నిరకాల వైద్య సేవలు కార్పొరేట్ హాస్పిటల్లో నందు అపరిమితంగా ఇప్పించేందుకు, మెడికల్ రి-ఎంబర్స్మెంట్ బిల్లులను త్వరితగతిన చెల్లించాలని,వారికి రావలసిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్,పెన్షన్ బకాయిల చెల్లింపు,స్వంత ఇంటి పథకం కొరకు 200 గజాల భూమి,తెల్ల రేషన్ కార్డుల తదితర సమస్యలపై టాస్కా నాయకులు స్పందించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని పోయి పరిష్కరించాలని తీర్మానించారు. సీనియర్ సిటీజన్లకు కూడ ఉచిత బస్సు సౌకర్యం, సుప్రభాత్ టౌన్ షిప్ నందు వృద్ధులకు ప్రత్యేక ఓపెన్-జిమ్ వచనాలయం నిర్మించాలని,నారపల్లి లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారానికి రెండు సార్లు ప్రత్యేకంగా వయోధికులకు మాత్రమే రక్త పరీక్షలు చేసి మందులు ఇచ్చేఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు కొట్టే మల్లయ్య, ఎస్.లక్ష్మీనారాయణ,ఎం.రాజనర్సు, ఎర్రప్రభాకర్,ఎన్.ప్రతాప్ సింగ్, సలహాదారులు చుక్కల నర్సయ్య ఎం.సత్యనారాయణ, బంగారి మల్లయ్య,వెంకట్ రెడ్డి,సర్జిత్ సింగ్,రఫిక్,దైవధీనం తదితరులు పాల్గొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి



ఏకే 47,కార్బన్, ఎస్ఎల్ ఆర్, పిస్టల్ తో పాటు పలు ఆయుధాలపై అవగాహన

జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్లో పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా పాల్గొని ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు

గోదావరిఖని పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గారు స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, పోలీసు చట్టాల గురించి, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9%ఎఎ% పిస్తోల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా,రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ట్రాఫిక్ ఎసిపి నర్సిహులు , ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అజయ్,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి,కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రామ్ప్రసాద్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆర్ ఐ దామోదర్ సంపత్, మల్లేశం, ఎస్ ఐ హరి శేకర్ ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈఎస్ఐ సౌకర్యం పొందేందుకు గరిష్ట వేతనం పరిమితిని రూ. 35 వేలకు పెంచాలి:లి సిఐటియు డిమాండ్

జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సిఐటియు అనుబంధ తెలంగాణ పెట్రోలియం మరియు గ్యాస్ క్యాజువల్, కాంట్రాక్ట్ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఈఎస్ఐ కార్పొరేషన్ రామగుండం కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. పెట్రోలియం రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కంపెనీ లోని ప్రమాదకరమైన పని ప్రదేశాలలో పనిచేస్తున్నారు. అయినప్పటికీ వారికి ఈఎస్ఐ సౌకర్యం వర్తించడం లేదు. యాజమాన్యాలతో యూనియన్లు చేసుకున్న ఒప్పందాల మూలంగా కనీస వేతనాల కంటే అధికంగా వేతనాలు, అలవెన్సులు పెట్రోలియం రంగంలో పనిచేస్తున్న వీరు పొందుతున్నారు. దాని మూలంగా వీరికి ఈఎస్ఐ సౌకర్యం వర్తించడం లేదు. కావున ప్రస్తుతం ఉన్న గరిష్ట వేతన పరిమితిని 35 వేల రూపాయలకి పెంచాలని, వేతనాలను లెక్కించేటప్పుడు అదనపు అలవెన్సులు కలప కూడదని, వినతి పత్రంలో ఈఎస్ఐ యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి కోశాధికారి ఎం రామాచారి, ఆ యూనియన్ రామగుండం బ్రాంచ్ అధ్యక్షులు సంపత్, మరియు బ్రాంచి ప్రధాన కార్యదర్శి ఏ మోహన్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికులను మరిచిన యాజమాన్యం. .గుర్తింపు సంఘాలు!

సింగరేణిలో పనిచేసీ పదవి విరమణ పొందిన కార్మికులకు రావలసిన సింగరేణి



లాభాల వాటా, దీపావళి బోనస్ ఇచ్చే తేదీని వెంటనే ప్రకటించాలి!.

తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐ కృష్ణ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టీ యు) అర్జీ 1.డివిజన్ కమిటీ సమావేశం గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో బుధవారం జరిగింది.ఈ సమావేశంలో లిటీ జీ ఎల్ బి కే ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ.లి మాట్లాడుతూ..సింగరేణి లో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులకు రావలసిన సింగరేణి లాభాల వాటా, దీపావళి బోనస్ (పి ఎల్ ఆర్) ఇచ్చే తేదీని సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలన్నారు.ఇప్పటికే సర్వీస్ లో ఉన్న కార్మికులందరికీ పండగల ముందు చెల్లించారనీ.సర్వీసులో ఉన్న కార్మికులకు చెల్లించేముందు రిటైర్డ్ కార్మికుల ను అసలు పట్టించుకోలేదన్నారు.రిటైర్డ్ కార్మికుల ఊసేఎత్తలేదనారు.ఇది ఎంతవరకు సమంజసమో సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు.

సింగరేణి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉందనీఅన్ని విషయాలలో స్పందిస్తున్న సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ గారు ఎలాంటి ప్రకటన ఇప్పటివరకు చేయలేదు. రిటైర్డ్ కార్మికులంతా 30-40 సంవత్సరాలు సింగరేణిలో పనిచేసి సింగరేణి ఉత్పత్తి లాభాలకు కారణమైన వారి సేవలను గుర్తించకుండా వారిని నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదన్నారు. సింగరేణి కంపెనీ దివాళ తీసి లేదనీ వేలకోట్ల లాభాలు వచ్చినాయనీ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఒకవైపు ప్రచారం చేస్తుందనీ.కానీ రిటైర్డ్ కార్మికులకు చెల్లించేందుకు మాత్రం మనసు ఎందుకు రావడం లేదనీ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు వెంటనే సింగరేణిలో పదవీ విరమణ పొందినకార్మికులకు లాభాల వాటా దీపావళి బోనస్ చెల్లించే విధంగా ఏర్పాట్లు చేయాలనీఆ తేదీని ప్రకటించి రిటైర్డ్ కార్మికులందరికీ చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర,డివిజన్ అధ్యక్షులు ఎం కొమరయ్య, డివిజన్ నాయకులు ఎం సి బాబు, పి మొండయ్య, ఐ సాంబయ్య, ఏ చంద్రయ్య, జనార్ధన్, మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు సమన్యాయం జరిగేలా చూడాలి



= అభివృద్ధి సుందరీకరణ పేరిట చిరు వ్యాపారుల

ఇబ్బంది పెట్టడం సరైనది కాదు.. బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన జి.ఎం కార్యాలయం ముట్టడిస్తాం= రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యను తీసుకుపోతాం

= రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్కోరు కంటి చందర్

జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్సింగరేణి సంస్థ అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చిరు వ్యాపారుల ఇబ్బంది పెడుతుందని పూట గడవడం కోసం

ఇతర ప్రాంతాల నుంచి ఎన్నో సంవత్సరాల క్రితం ఇక్కడికి వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటూజీవిస్తున్నావారి జీవితాలు ఆగమ్యగోచరంగా గందరగోళంగా మారాయని సింగరేణి సంస్థ చిరు వ్యాపారులకు సమన్యాయం జరిగేలా చూడాలని లేదంటే బిఆర్ఎస్ పార్టీ చిరు వ్యాపారులకు అండగా నిలుస్తుందని వారి తరఫున పోరాటం చేస్తుందని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం సాయత్రం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గోదావరిఖని పట్టణంలోని హనుమాన్ నగర్ శివాజీ నగర్ గాంధీనగర్ ఓల్డ్ అశోక్ టాకిస్ తదితర ఏరియాల్లో చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న వ్యాపారులుముందస్తు సమాచారం లేకుండా వారికి ఎలాంటి సమయం ఇవ్వకుండా దౌర్జన్యంగా వారి దుకాణాలనుకూల్చడంతో వ్యాపారస్తులు ఆవేదన చెందుతున్నారని భయ భ్రాంతులకు గురైతున్నారని అన్నారు చిరు వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా వారి దుకాణం కూల్చివేయడం ఎంటని ప్రశ్నించారు. వ్యాపారాలు చేసుకుంటేనే బతికే పేద కుటుంబాలను రోడ్డుమీద పడేయడం సింగరేణి సంస్థకు ఎంతవరకు న్యాయమన్నారు. చిరు వ్యాపారస్తులకు న్యాయం జరగకపోతే బిఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాడుతామని జిఎం కార్యాలయం ముట్టడి చేపడతామని రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యను తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.పదేళ్ల కెసిఆర్ ఉప్పు నాయకత్వంలో100 కోట్ల నిధులతో రామగుండం కార్పోరేషన్ లో త్రాగు నీరు డ్రైనేజీ సమస్యలను తీర్చడం జరిగిందన్నారు.కుల్చడం వారిని రోడ్డున పడేయాడమేనా మీరు తెచ్చిన మార్పా అని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్ బాదె అంజలిఅచ్చే వేణు నారాయణదాసు మారుతి చల్లగురుగుల మొగిళి చెలకలపల్లి శ్రీనివాస్ ఆడప శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ఇరుగురాళ్ల శ్రావన్ మహేందర్ శేషగిరి వెంకన్న చింటూ నిట్టూరి రాజు నీరటి శ్రీనివాస్ శ్రీనివాస్ రాజ్ కుమార్మహేందర్ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న బీపీ నాయక్..



అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం ..

పంట నష్టపరిహారంపై శాస్త్రీయ పద్ధతిలో సమగ్ర సర్వే నిర్వహించి బాధితులను ఆదుకోవాలి ...

విద్యుత్ సమస్యలు, పాఠశాల మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి..

ఖమ్మం/వైరా అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

బోనకల్/సోమవారం: స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారానికై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా ఇటీవల పంట నష్టపరిహారం పైన ఏర్పడిన సంసిద్ధతపై వ్యవసాయ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం జరిగేలా చూడడం ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, అందుకు అధికారులందరూ సహకరించాలని కోరారు. పంట నష్ట పరిహారంపై శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధరణి సమస్యల పైన, భూ రిజిస్ట్రేషన్ సమస్యలపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని త్వరితగతిన వాటిని పరిష్కరించాలని మండల రెవెన్యూ అధికారి మరియు గిర్దావర్లను కోరారు. విద్యుత్ సమస్యల పైన, పాఠశాల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజల తరఫున విజ్ఞప్తించారు. అదే దిశగా సమస్యలకు పరిష్కారం చూపుతామని అధికారులు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లాషాపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 28: మండలంలోని ఖిలాషాపూర్, అశ్వరావుపల్లి, జాఫరగూడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేష్, సెర్ప్ అధికారి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యంను విక్రయించాలని కోరారు. టోకెన్ ఇచ్చిన రైతులకు సంబంధించిన ధాన్యంను మాత్రమే కాంటాలు వేయాలని హమాలీలకు సూచించారు. కాంటా వేసిన ధాన్యం కు సంబంధించిన వివరాలను వోపీఎంఎస్ లో ఎంట్రీ చేసి రెండు రోజులలో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలలో జమ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని నిర్వహక కమిటీ సభ్యులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపిఎం సారయ్య, సీసీలు ఉమ, సంపత్,సరోజన, రాజమహేశ్వర్ రెడ్డి, మహేశ్వరి గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు బురుగు లావణ్య. తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, డి.మహిపాల్ రెడ్డి, లక్ష్మి, మమత, అపర్ణ, అండాలు, రాజమౌళి, పద్మావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు

## వైరా లో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా వైరా ఎమ్మెల్యే కి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ వైరా మాలోత్ రాందాస్ నాయక్ విచ్చేసి కేక్ కటింగ్ చేసి పొంగులేటి శీనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టి పిసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న శేఖర్, పొదిలి హరినాథ్ ,మచ్చ బుజ్జి, నంబూరి కనకదుర్గ, గుగులోత్ లక్ష్మీబాయి, బిడికే రత్నం, కర్నాటి హనుమంతరావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, కట్ల సంతోష్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, కొల్లి రమేష్, నాళ్ల రమేష్, గరిడేపల్లి కిషోర్, పుల్లారావు, వేల్పుల రామారావు, డేవిడ్, వాంకుడోత్ భీక్యా, దుగ్గిరాల ఎలీషా, బుడిగి వెంకన్న , దుగ్గిరాల జాకోబు, భూనాద్రి నవీన్, మోదుగు లక్ష్మయ్య, ఎస్ కే అనీఫ్, దుర్గ, సైదుబాబు, అమర్లపూడి అబ్బాస్, అఖిల్, మంద జీవన్, ఎస్.కె హుస్సేన్ , పండు,గూగులోత్ రవి, సాయి, వేముల శ్రీనాథ్, గున్నాల సురేష్ ,వీరయ్య, లక్ష్మయ్య, బాలరాజు, ఎస్ కె తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే గొప్ప నాయకుడు పొంగులేటి శ్రీనన్న



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల లో

డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, తోటకూరి శివయ్య

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 2(4 అక్షరంన్యూస్)

తాను అధికారంలో ఉన్నా లేకున్నా, ఎవరికి ఏ కష్టం వచ్చినా అన్నా శ్రీనన్నా అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి కార్యకర్తలు,ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించే మహా వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని డిసిసిపి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మ దినం ను పురస్కరించుకొని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలోజన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కామేపల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు, పంపిణీ కార్యక్రమం మరియు తాళ్లగూడెంలోని మార్త వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం భారీ కేక్ కట్ చేసి, ఆనందోత్సాహాల మధ్య కార్యకర్తలకు, అభిమానులకు నాయకులకు స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, జిల్లా తెలుగుదేశం నాయకులు తోటకూరి శివయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన భారీ అవినీతి వల్ల, ఇష్టా రాజ్యపు కుటుంబ పరిపాలన, నియంతృత్వ పోకడల వలన గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అభివృద్ధి కంటే మూడు లక్షల మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ నేడు ఎంతో వెనకబడిపోయింది. నిరుద్యోగుల శాతం పేదరిక శాతం పెరిగిపోయింది, గత పది ఏళ్ల నుండి పేదలకు రేషన్ కార్డులు ఇండ్లు జీవనోపాధి లేక వలస పోతున్నారు. ఇటువంటి సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి పొంగులేటి శ్రీనన్న అని, భారతదేశంలో ఏ వ్యక్తి చేయని విధంగా చాలెంజ్ చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా తన ప్రభావంతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, ప్రభుత్వం ఎంత ఆర్థిక భారం ఉన్నా, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉందని తెలంగాణకు ఒక దిక్సూచిగా పేద ప్రజల ఆశాజ్యోతిగా, పొంగులేటి శీనన్న చిరస్థాయిగా పేద ప్రజల ఆశాజ్యోతి గా నిలిచిపోతారని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.కె పతే మహమ్మద్,డా. నెల్లూరి చందన, పాస్టర్ జాన్సన్ మండల నాయకులు దొడ్డిగర్ల సుందరం, భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, ఎస్.కె రబ్బానీ పాషా మేకల మహేష్ బాబు, పల్లె వెంకట్రాములు,అంబడి పూడి సత్యనారాయణ భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, భూక్య సుమన్ బండి లక్ష్మీనర్స్,బండి ఎల్లయ్య, దొడ్డ వెంకన్న చింతల వెంకయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య ఇట్టా శీను కోల వెంకటేశ్వర్లు, మల్లెంపాటి అప్పారావు బొడ్డు లక్ష్మీనారాయణ గుగులోత్ రవి, భూక్య సుమన్ తదితరులు పాల్గొన్నారు

## చింతోజు నాగేశ్వరరావు కు లీడర్షిప్ సర్టిఫికెట్



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ జిల్లా 320 హైదరాబాదులో నో వేటల్ హొటల్లో రీజనల్ లయన్స్ లీడర్షిప్ అఫ్ఇన్స్టిట్యూట్( %=లా×)

%మూడు రోజుల పాటు వర్క్ షాప్ లో కొత్త ఆలోచనలు స్వయంగా నిర్ణయాలు సమాజానికి జీవితానికి ఉపయోగపడే అంశాల గురించి వర్క్ షాప్ నిర్వహించారు మూడు రోజులు జరిగిన ఈ వర్క్ షాప్ లో చింతోజు నాగేశ్వరరావు శిక్షణ పొందారు వర్క్ షాప్ లో ‘2024 ‘25 సంవత్సరానికి గాను రీజనల్ లీడర్షిప్ సర్టిఫికెట్ జిల్లా 320 ఈ నుండి ఖమ్మం జిల్లా వైరా క్లబ్ నుండి వర్క్ షాపు లో శిక్షణ పొందిన మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ లయన్ చింతోజు నాగేశ్వరరావు మల్టిపుల్ 320 మల్టిపుల్ లీడర్స్ చేతుల మీదుగా లీడర్షిప్ సర్టిఫికెట్ ను సోమవారం అందుకున్నారు. నాగేశ్వరరావును లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీలగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చెరుకూరు శ్రీనివాసరావు హనుమాయమ్మ కొల్ల రాంబాబు నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు పులి కృష్ణర్జున రావు ఏడు నూతల బుచ్చి రామారావు తదితరులు అభినందించారు.

## తల్లాడ లో యువతకు సభ్యత్వాన్ని నమోదు చేసిన..రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్,)

భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ లో సభ్యత్వ కార్యక్రమం పై సమావేశాన్ని మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు తల్లాడ లో బూత్ నెంబర్ 19లో కొందరు యువతకు సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో భాజాప సభ్యత్వం గణనీయ స్థాయిలో జరుగుచుందని అన్నారు అట్లాగే సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మండలంలో ప్రథమ స్థానంలో పదివేల సభ్యత్వాల చేరువలో ఉందని తెలిపారు. భాజాపా సభ్యత్వానికి అనూహ్య స్పందన ఉందన్నారు ఏ ప్రాంతానికి వెళ్ళిన ఏ పల్లెకు వెళ్లిన భాజాపా సభ్యత్వాన్ని ప్రజల స్వచ్ఛందంగా తీసుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా యువత మహిళలు రైతులు రైతు కూలీలు సంబంధ వర్గాల వారు భాజాప సభ్యత్వం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వారు స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని అన్నారు బూత్ స్థాయిలో భాజాప పటిష్టం అవుతుందని తెలిపారు రాబోయే సంస్థాగత ఎన్నికలలో పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా పాత సీసాలో కొత్త సారా చందంగానే పరిపాలన ఉందన్నారు. వారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా రైతులకు రైతు కూలీలకు రైతు భరోసా నిరుద్యోగ యువతకు భృతి వృద్ధులకు మూడు వేల పెన్షన్ వికలాంగులకు 6000 పెంపు ఇంతవరకు జరగలేదని అన్నారు. ఈ విధమైన వాగ్దానాలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుంది. ఈ ప్రభుత్వం అని అన్నారు. తక్షణమే వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భాజపా డిమాండ్ చేస్తుందని అన్నారు. తల్లాడలో పత్తి సిసిఐ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని తెలిపారు. రైతుల వద్దనుండి మధ్య దళారీలు తక్కువ రేట్లకు ఐదు ఐదున్నర వేలకే క్వింటాల్ పత్తి కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతుల నష్టపోతున్నారని తెలిపారు.. తక్షణమే వ్యవసాయ మార్కెట్ వారు పరిశీలించి రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చేటట్లు చూడాలని తెలియజేశారు. తల్లాడ మండలంలో అత్యధిక స్థాయిలో వరి పంట వేసిన సందర్భంగా వారు అన్నట్లుగా అన్ని రకాల వడ్లకు

500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు మద్దతు ధరతో పాటుగా రైతులకు 500 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ధాన్యాన్నికొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు

ఆపతి వెంకట రామారావు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు మండల కార్యదర్శి పెరిక కిరణ్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి చల్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి ...




సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు...

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుంది అని విమర్శించారు. మతాలు మధ్య చిచ్చు పెట్టి దేశంలో మత ఉన్మాదం పెరిగేందుకు బిజెపి, ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నాలు చేస్తున్నాయి అని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు, వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను గత ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు . ఈ సమాజంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 28: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందడంతో పాటు మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని కోమల్ల బస్టాండు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..కోమల్ల గ్రామానికి చెందిన కొరిపెల్లి లక్ష్మి (70) అనే వృద్ధురాలుతో పాటు బండి భారతమ్మ అనే మహిళ చింతలగూడెం వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో జనగామ నుండి హన్మకొండ వైపు వెళ్తున్న కారు ఢీ- కొ%శీ%దిఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కొరెపల్లి లక్ష్మి మృతి చెందారు. భారతమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటుఆస్పత్రికి తరలించారు.

## పాఠశాలకు మౌలిక వసతులు...

వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు

ఖమ్మం//వైరా అక్టోబర్ 6 (అక్షరంన్యూస్)



ప్రభుత్వం కల్పించే వసతులతో పాటుగా పాఠశాల సిబ్బంది కూడా వారి వారి ఆర్థిక పరిస్థితి అనుగుణంగా పాఠశాలకు సహాయ సహకారాలు అందించటం అభినందనీయమని, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సిపిఎస్ ప్రాథమిక పాఠశాల యందు పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ శ్రీమతి యాస కృష్ణకుమారి వారి భర్త ప్రభుత్వ ఉపాధ్యాయులుకీర్తిశేషులు గడల సత్యనారాయణ గారి గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు స్పందించిన కృష్ణకుమారి పాఠశాలకు 7000/- రూపాయలు విలువచేసే ఫ్యాన్లు, సిబ్బందికి లంచ్ బాక్సులు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మేడం గారి యొక్క దాతృత్వాన్ని వెలకట్టలేమని విద్యార్థుల యొక్క అవసరాన్ని తీర్చడంలో ప్రతి సంవత్సరం పాఠశాలలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం మంచి పరిణామమని ఆయన అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందించినారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి మాధవరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాస చారి, గంగవరపు గృహలక్ష్మి, పెనుగొండ ఉపేంద్ర రావు, బండారు పద్మజ, కల్వ సుజాత, పుష్ప, సునీత సైదా వైష్ణవి తదితరులు పాల్గొనినారు.

## సుల్తానాబాద్ లో కార్తీక నగర సంకీర్తన.



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), అక్టోబరు 28, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ సాంబశివ దేవాలయం నుండి చేపట్టిన నగర సంకీర్తనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమికి ముందు నుండే ఆశ్వీజ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు ఈ నగర సంకీర్తన సాంబశివ దేవాలయం పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుంది.పూజారి రమేష్ శర్మ కార్తీక దీపం జ్యోతి ని పట్టుకొని రాగా పలువురు దంపతులు ఆ జ్యోతిలో వత్తులు వేసుకొని మొక్కుకోవడం ఆనవాయితీగా వస్తుంది.కాగా సోమవారం రామ ఏకాదశిని పురస్కరించుకొని పూజారి రమేష్ శర్మ కుమారుడు సాయి ప్రణయ్ శర్మ దీపం జ్యోతిని తీసుకొని రాగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నగర సంకీర్తన అనంతరం శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేసి పురాణం శ్రావణం చెప్పారు. పూజారికి భక్తులు, దంపతులు దీప దానం చేసి ఆశీర్వచనం పొందారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత వాడలో గల శివాలయం పూజారి వల్ల కొండ మహేష్ శర్మ , భక్తులు బండి రామ్మోహన్, కొమురవెల్లి భాస్కర్, అంజయ్య ,సత్యం, శ్రీనివాస్, పైడ ఆంజనేయులు, మహిళలు పారువెళ్ల కళ్యాణి, వైష్ణవి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## దోమపోటును తట్టుకునే వరి రకం కేదార్







లిపెట్టుబడి తక్కువ ı దిగుబడి ఎక్కువ ఇండస్ కేదార్ తో నే సాధ్యం

లి ఇండన్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లి కంపెనీకి చెందిన జ్యోతి వరి వగడం

సుమారు 45బస్తాలు లి తెగుళ్లను దోమపోటను తట్టుకునే రకం

లి కంపెనీ ప్రతినిది అల్లంనేని వాసులి ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కంపెనీ హైబ్రిడ్ వరి రకం కేదార్ మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మైలారం గ్రామంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైబ్రిడ్ వరి రకం కేదార్ రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా పలు గ్రామాల నుండి మైలారం.కొత్తగూడ.గాంధీనగర్.గ్రామాల నుండి దాదాపు 90 మందికి పైగా రైతులు కేదార్ వరి వంగడం. ప్రదర్శనలో పాల్గొని వీక్షించడం జరిగింది కేదార్ వరి రకం సాగు చేసిన మైలారం గ్రామానికి చెందిన రైతు బానోత్ సుమన్ మాట్లాడుతూ

ఇండన్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం కేదార్ సీడ్స్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని మంచిగా ఏపుగా పెరిగి వైరస్ లను తట్టుకొని గొలుసు భారీ వస్తుంది వర్ష ప్రభావానికి పడిపోకుండా ఉంటుంది. ముఖ్యంగా అన్ని రకాల తెగులను తట్టుకొని దిగుబడినిస్తుందని రైతు తెలిపారు సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు కేదార్ వరి రకం ను చూసిన రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు, ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ %డ% పెస్టిసైడ్స్ .సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్ హలవత్ సుమన్ రైతులు పాల్గొన్నారు

## జిల్లా టీఎస్ జేయు అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్ ఎన్నిక....!



ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి.

ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగొని.

రాజన్న సిరిసిల్ల/వేములవాడ, అక్టోబర్ – 28 (అక్షరం న్యూస్):

ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగొని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా

కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, తాటిపల్లి. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొలగాని చందు,సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, సురేష్, నరేష్, సంతోష్, సుల్తాన్ శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## వినుత్న రీతిలో మంత్రి పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమాని



పేద కుటుంబాలకు పెద్దన్న పొంగులేటి తెలంగాణ ఉద్యమకారుడు: బత్తిని రాజశేఖర్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.28/ అక్షరం న్యూస్బీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని బత్తిని రాజశేఖర్ సోమవారం మంత్రి పొంగులేటి కి వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో హ్యాపీ బర్త్ డే పొంగులేటి శీనన్న అంటూ వందలాదిమంది విద్యార్థులతో కలిసి ఆకర్షించేలా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి పై ఉన్న తన అభిమానాన్ని ఈ రకంగా చాటుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతగా పొంగులేటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన అన్నారు. స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతోమంది పేద కుటుంబాలను పొంగులేటి ఆదుకున్నారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలో మున్ముందుకు యువత సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సహకరించిన గురుకుల విద్యార్థినులకు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు అజయ్ కుమార్, మొగరం శివ, ఎస్కే పాషా, సందీప్ కుమార్ ముఖ్యులు పాల్గొన్నారు.

## నిర్వాసిత గ్రామాల ను పట్టించుకోవాలని ఎన్టిపిసి గేటు ముందు వంట వార్పు... అడ్డుకున్న పోలీసులు



.... మాజీ ఎమ్మెల్యే చందర్ అరెస్ట్ విడుదల

జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల వహిస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎన్టీపీసీ గేటు ముందు చేపట్టిన వంటావార్పు నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎన్ టి పి సి గేటు ముందు నిరసన వంటావార్పు కార్యక్రమం చేపట్టేందుకు నిర్వాసిత కుటుంబాల ఆధ్వర్యంలో గేటు వద్దకు మేడిపల్లి సెంటర్ నుండి ర్యాలీతో తరలివస్తుండగా మార్గం మధ్యలోనే రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మాజీ ఎమ్మెల్యే చందర్ డిప్యూటీ మేయర్ అభిషేక రావు, మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణతో పాటు పలువురు కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ఎన్ టి పి సి యాజమాన్యం నిర్వాసిత కుటుంబాలు కాలనీలలో సిఎస్ఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు సి ఎస్ ఆర్ నిధులతో ఎక్కడెక్కడ అభివృద్ధి పనులు జరుపుతున్నారు వివరాలు తెలపాలని ఎన్ టి పి సి హెచ్ ఆర్ అధికారులను కోరిన వివరణ ఇవ్వడం లేదని అన్నారు, ఎన్ టి పి సి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూములు అప్పగించి ఎన్టీపీసీ కాలుష్యంలో బతుకుతున్న తమ కాలనీలను పట్టించుకోవడంలేదని అన్నారు ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా అదుపులో తీసుకొని అరెస్టు మాజీ ఎమ్మెల్యే చందర్ తోపాటు కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కృష్ణవేణి మరో 20 మంది బిఆర్ఎస్ నాయకులను పోలీసులు సొంత పూచికత్తు పై వదిలారు.

## ఎన్ టి పి సి లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం



జ్యోతి నగర్ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నవంబర్ 3 వరకు జరిగే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ఎన్ టి పి సి లోఈడి కేదారి రంజన్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేపించి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ప్రారంభించారు. సోమవారం ఉదయం ఎన్ టి పి సి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఈ డి కేదారి రంజన్ పాండు ఎన్టీపీసీ సంస్థలో విజిలెన్స్ విభాగం చేపడుతున్న కార్యక్రమాలను ఉద్యోగులకు వివరించారు ఈ సందర్భంగా సోమవారం నుండి నవంబర్ 3 వరకు జరిగే విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు పలు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా ఉద్యోగులచే విజిలెన్స్ ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిఎంలు ఏ కే త్రిపాఠి, ఎస్ కే సహా, హెచ్ఆర్ఏజియం విజయకుమార్ సిక్ ధర్, విజిలెన్స్ ఏజీఎం సుధాకర్ భోగరాజు తోపాటు ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు మండలంలో ప్రజా వేదిక

హాజరుకానున్న డిఆర్డిఓ

హనుమకొండ/భీమదేవరపల్లి/అక్టోబర్ 28(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం గత ఆర్థిక సంవత్సరంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై 14 వ సామాజిక తనిఖీ, ప్రజా వేదిక నిర్వహించనున్నారు. ఈ నెల19 నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామాలు వారిగా సామాజిక తనిఖీలు చేపట్టి గ్రామ సభలు నిర్వహించారు. కాగా నేడు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ నాగ పద్మజ , అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం కోరారు.

## శతక కర్త వీరబ్రహ్మాం దంపతులకు ఘన సన్మానం



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 28(అక్షరం న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆచార్య డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య గ్రంథాలయంలో వేదాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన శ్రీమంతుల వీరబ్రహ్మాం విశ్వకర్మ రచించిన సంజీవ సత్యాలు అనే పుస్తకాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ పురేళ్ళ విఠలాచార్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా విఠలాచార్యులు మాట్లాడుతూ శతకం పండిత పామరులకు అర్థమయ్యే విధంగా సులభ శైలిలో కవితం రాశారని వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ శతకంలో కుటుంబ సభ్యులు ఆత్మీయత వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆదరణ అదేవిధంగా చెట్లను పెంచడం అప్పులు చేయక పొదుపు చేయడం వివిధ వృత్తుల సమస్యల వ్యవసాయ ప్రాముఖ్యత మొదలైన అనేక అంశాలను సామెతలను పలుకుబడులు పుష్కలంగా ఉన్నాయని కవి వీర బ్రహ్మాం ను అభినందించారు

ఈ సందర్భంగా కవి రచయిత ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శతకా పుస్తకం పరిచయంలో చక్కగా కులంకుషంగా కవితం చేశారని వీరబ్రహ్మాం అభినందించారు అనంతరం శ్రీమంతుల భారతి వీరబ్రహ్మాం లను ఘనంగా శాలువతో సన్మానించారు అనంతరం నిజాన్ని నిగ్గు తేల్చిన సజీవ సత్యాలు పుస్తకాన్ని రచించిన కవి శ్రీమంతుల వీర బ్రహ్మాం విశ్వకర్మ మాట్లాడుతూ తాను రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని తన అనుభవాలను సామాజికంగా కాలానుగుణంగా వస్తున్న మార్పులు చేర్పులను కుటుంబ నేపథ్యాలను కాలానుగుణంగా వస్తున్న మార్పులను తన శతకంలో తనకు తోచిన విధంగా గ్రామీణ పలుకుబడులను ఉపయోగించి తొలి ప్రయత్నంగా రాశారని దీనిని మారేలా వంటి గొప్ప వ్యక్తి ఆవిష్కరించడం నా జన్మకు మధురానుభూతిని మిగిలించిందని అన్నారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ నాయకులు శివ పల్లి రాజేశం కౌలే జగన్నాథం వేదాస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాలచార్యులు కోశాధికారి లక్ష్మయ్య కౌలు ఇమ్మడోజు భద్రయ్య సదాశ్రీ సత్యనారాయణ శాస్త్రి గోవర్ధన చార్యులు లింగాచార్యులు సజీవ సత్యాలు శతక కర్త శ్రీమంతుల భారతి విశ్వబ్రహ్మాం విశ్వకర్మ పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) అక్టోబర్ 28:

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో సోమవారంమాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరిపుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే కడియంశ్రీహరి తెలిపారు

## గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి.



బూర్గంపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించిన.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/ అక్టోబర్-28/ అక్షరం న్యూస్/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో, నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,సీఐ వినయ్ కుమార్,ఎస్సైలు రాజేష్,నాగబిక్షం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో 500మందికి అన్నదానం...




ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28( అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్మార్ట్ కిడ్జ్ స్కూల్ అధినేత చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన పుట్టిన రోజున సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## అర్ధరాత్రి నుంచే షురూ...



అట్టహాసంగా ప్రారంభమైన పొంగులేటి జన్మదినోత్సవ వేడుకలు...

క్యాంపు కార్యాలయంలో పటాసులు కాల్చి సంబురాలు..

ఖమ్మం)8 తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం : జనం యావత్తు మెచ్చిన నాయకుడు.... మకుటం లేని మహరాజు పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచే షురూ అయ్యాయి. హ్యాపీ బర్త్ డే శీనన్న అని పురవీధులు ఉలిక్కిపడేలా గట్టిగా కేకలు వేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పటాసులు కాల్చి సంబురాలను అట్టహాసంగా ప్రారంభించారు. వివిధ మండలాలకు చెందిన నాయకులు వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శీనన్న వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, గుమ్మా రోశయ్య, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, దుర్గా, ఆటో ప్రసాద్ , ఉపేందర్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మలీదు జగన్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల ..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

కార్పొరేటర్ మలీదు జగన్ భౌతిక కాయాన్ని సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల కన్నీటి పర్యంతం అయిన మంత్రి తుమ్మల....మలీదు జగన్ అకాల మరణం ఎంతో బాధగా ఉంది..జగన్ సేవలు మరువలేనివి డివిజన్ లో ప్రజా సమస్యల పై జగన్ నిత్యం పని చేసేవాడు.పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకుణ్ణి కోల్పోయాంజగన్ కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి...

**.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...



ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు..

బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా..

రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ..

కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం..

ముగింపు రోజు విజేతలకు పొంగులేటి

చేతుల మీదుగా బహుమతుల పంపిణీ..

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం : వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ

ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెరీరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో....

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో.

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన

రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ముగిసిన సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే వొడితల**




కరీంనగర్ /చిగురుమామిడి/ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న సిపిఎల్ నాలుగు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు , అనంతరం సుందరగిరి వర్సెస్. కొహెడ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ జరిగింది , ఇందులో కొహెడ జట్టు విజయం సాధించింది , చివరి ఓవర్ వరకు విజయం కోసం పోరాడిన ఇరు జట్లను అభినందిచిన సతీష్ కుమార్ బహుమతులను ప్రదానం చేసారు , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినిత-శ్రీనివాస్ రెడ్డి . సింగిల్ విండో ఛైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య , జిల్లా నాయకులు సాంబారీ కొమురయ్య , మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి .మరియు మాజీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పెనుకుల తిరుపతి , వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టులు ..పారాహుషార్..!

హైదరాబాద్,అక్టోబర్28((అక్షరం న్యూస్)

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్ట్ల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు.

పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్లైన్ కుంభకోణమని సీఈఆర్టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్లైన్లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్కీబాత్లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర

హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్లు, ఇన్వెస్ట్మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి.ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు.

# వినాయక మండపం స్థలంలో క్రాకర్స్ షాప్, భక్తుల ఆగ్రహం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : అల్కాపురి టౌన్ షిప్ వినాయకుడు అంటే చాలా ప్రసిద్ధ. ఇటీవల లడ్డూ వేలం పాటలో రూ.20 లక్షలకు ఇక్కడి వినాయకుడి లడ్డూ సొంతం చేసుకున్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక అల్కాపురి టౌన్ షిప్ రోడ్ నెం 13 లోని వినాయక మండపం చౌరస్తాలో క్రాకర్స్ షాప్ పెట్టడంతో స్థానిక భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. తాము ఎంతో ఇష్టంగా కొలిచే వినాయకుడి మండపం దగ్గర వ్యాపార లాభాపేక్షతో ఓ క్రాకర్స్ షాప్ పెట్టడం పట్ల భక్తులు మండిపడుతున్నారు. అదే విధంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా... విచారణ జరుపుతున్నామని అన్నారు. ఈ క్రాకర్స్ షాప్ నిర్వహణపై ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడం స్థానిక ప్రజలకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ప్రసిద్ధి పొందిన అల్కాపురి టౌన్ షిప్ వినాయక మండపం ప్లేస్ నుంచి క్రాకర్స్ షాప్ తొలగించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దేవుడి కోసం కేటాయించిన స్థలాన్ని వ్యాపార నిర్వహణకు ఎలా ఉపయోగిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.

## మృతి చెందిన యువకుని కుటుంబాన్ని పరామర్శ



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 28 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కాట్నపెల్లి మాజీ వార్డు మెంబర్, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, తెలంగాణా పత్రిక రిపోర్టర్ భక్తు కుమార్ యొక్క కుమారుడు భక్తు శివరాం ఆదివారం ఉదయం మరణించగా సోమవారం రోజు వారి గ్రామం అయిన మల్లన్నపెల్లి కి మాజీ కాట్నపెల్లి ఎంపీటీవీ కట్టేకోల తార భర్త,కాంగ్రెస్ నాయకుడు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కట్టేకోల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల ఉపాధ్యక్షులు, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబోజి సునీల్ లు వెళ్లి భక్తు కుమార్ ని పరామర్శించి, వారిని ఓదార్చి భక్తు కుమార్ కి, వారి కుటుంబానికి నాయొక్క ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేసినారు. చిన్న వయస్సు అయిన శివరాం మరణం చాలా భాదకరం అని, ఇటువంటి సమయం లో ఆ దేవుడు కుమార్ కి ధైర్యాన్ని ప్రసాదించాలని వీరు అన్నారు.

# రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

- రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి.
- సాగుదారులకు భూములపై హక్కులు కల్పించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 28 అక్టోబర్ /అక్షరం న్యూస్ : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబందించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టలపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబాసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రిగ్గలకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార విధాలా చేయాలనీ, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామిరెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని..

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 అక్టోబర్/ అక్షరం న్యూస్ : ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న బజార్ లో నివాసం ఉంటున్న ముగ్ధంపురం చంద్ర సేన %o/శీ% రత్నయ్య ఇంటి నెంబర్ 6-3-73 గల బిల్డింగ్ షాపు తన నాన్నగారైన మొగ్ధంపురం రత్తయ్య గారి పేరున పట్టా ఉన్నదని, మా నాన్నగారికి ముగ్గురి సంతానం, మా తమ్ముళ్ళు ఇద్దరు అనగా ముక్తాపురం వేణు మరియు ముగ్ధంపురం రవి చనిపోవడం జరిగిందని, వారసుడు గా నేను ఒక్కడినే ఉన్నానని అట్టి బిల్డింగ్ కు ముగ్ధంపురం శోభారాణి సర్వేనెంబర్ 143లో 102 చదరపు గజాల స్థలంలో ఉన్న బిల్డింగుకు అక్రమంగా తన పేరు మీదకు మార్చుకున్నందున కు ఏ పత్రాల ఆధారంగా క్రమబద్ధీకరించారో వాటి యొక్క పూర్తి వివరాలు తెలియజేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

పినపాక మండలం ఏడుల్లబయ్యారం గ్రామంలో నివాసం ఉంటున్న జక్కుల వెంకటేశ్వరరావు 1986వ సంవత్సరంలో గోదావరి వరదల వలన ఇల్లు మునిగిపోయిందని, దానికి గాను ప్రభుత్వం వారు 1987 లో భూపాలపట్నం గ్రామంలో 15 సెంట్లు భూమిని ఇచ్చినారని,ప్రభుత్వం వారు అటవీ శాఖ కార్యాలయం కొరకు కావాలని అడిగారు అని,దానికి బదులుగా పినపాక మండలం ఎల్ సి రెడ్డి పల్లి గ్రామంలో 1992లో సర్వేనెంబర్ 15/1 మూడు ఎకరాల భూమిని ఇచ్చి ఉన్నారు అని దానిని ఇప్పుడు అటవీ శాఖ వారు స్వాధీన పరుచుకున్నారని, అది ఏమిటి అని అడిగితే మాకు పైనుంచి ఆర్డర్స్ వచ్చాయని తెలిపారు అని మా భూమిని మాకు అప్పుజెప్పి విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పినపాక తాసిల్దార్ కు ఎండర్స్ చేయడం జరిగింది.

దుమ్ముగూడెం మండలం మంగు వాయి బాడువా గ్రామంలో నివాసం ఉంటున్న పోడియం సురేష్ ది. 27-08-2024 న షార్ట్ సర్క్యూట్ వలన ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, ఆర్థికంగా ఇంటి మనానికి భరోసా కల్పించాలని చేసిన దరఖాస్తులను పరిశీలించి హౌసింగ్ డిపార్ట్మెంట్ ఐటీడీఏకు ఎండార్స్ చేయడం జరిగింది.

. అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామంలో నివాసం ఉంటున్న గుగులోతు వెంకటమంగా %ఒ/శీ% దుర్గయ్య తనకు అనారోగ్య కారణం వలన నెలనెలా రక్తం ఎక్కించుకోవలసి ఉన్నదని, దీనికి తోడు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందువలన పింఛన్ ఇప్పించవలనని చేసిన దరఖాస్తును పరిశీలించి డిఆర్డిఓ కు ఎండార్స్ చేయడం జరిగింది.గుండాల మండలం కాంచనపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న వికలాంగురాలైన కుంజ శైలజ ఇంటర్ వరకు చదువుకున్నానని, తాను స్వయం శక్తితో ఎదగాలనుకుంటున్నాను అని దానికి గాను గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి ఈడీఎంకు ఎండార్స్ చేయడం జరిగింది. మణుగూరు, రాజీవ్ గాంధీ నగర్ లో నివాసముంటున్న ఇట్లా పుష్ప కుమారి %ఒ/శీ% నవీన్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఎస్సై కుమారస్వామి కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /28 అక్టోబర్ /అక్షరం న్యూస్ : గతేడాది జూన్ నెలలో నర్సంపేట వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన ఎస్ఐ కుమారస్వామి కుటుంబానికి ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ 10,05,000/-(పది లక్షల ఐదు వేల రూపాయలు) నగదును చెక్కు రూపంలో అందజేశారు. డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ విధులు ముగించుకొని వెళుతూ కారు ప్రమాదంలో ఎస్సై కుమారస్వామి గతేడాది మరణించారు.భద్రతా ఇన్సూరెన్స్ విభాగం నుండి మంజూరైన ఇట్టి నగదును వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ విధుల నిర్వర్తించే పోలీసు అధికారులు మరియు సిబ్బంది ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ ఏవో జయరాజు,సూపరింటెండెంట్ శ్రీనివాస్,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి.



బూర్గంపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 28 అక్టోబర్ /అక్షరం న్యూస్: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,సీఐ వినయ్ కుమార్,ఎస్సైలు రాజేష్,నాగబిక్షం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**పొంగులేటి జన్మదినం సందర్బంగా అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు**

**భారీ ర్యాలీతో ప్రగతి మైదానం చేరుకున్న క్రీడాకారులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 28 అక్టోబర్ /అక్షరం న్యూస్ : రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొనికొత్తగూడెంలో నిర్వహిస్తున్న రాష్ట్ర కబడ్డీ పోటీలను సోమవారం అటహాసంగా ప్రారంభించారు. ఓల్డ్ డిపో వద్ద పొంగులేటి జన్మదిన సందర్భంగా కబడ్డీ క్రీడల జిల్లా కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు, నాగ సీతారాములు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, తదితర కాంగ్రెస్ నాయకులు భారీ కేకును కట్ చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిళ్లు, ఎడ్ల బండ్లు, కొమ్ము నృత్యాలతో క్రీడాకారులు, పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. జై పిఎస్ఆర్ జై కాంగ్రెస్, జై పొంగులేటి, జైజై పొంగులేటి నినాదాలతో కొత్తగూడెం పుర వీధులు మార్మోగాయి. ఈ ర్యాలీలో గిరిజన సాంప్రదాయ కొమ్ము నృత్యం, బాణా సంచా పేలుళ్లతో కొత్తగూడెం ఓల్డ్ బస్ డిపో నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ గా వచ్చి, క్రీడాకారులతో స్టేడియంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం దయాకర్ రెడ్డి క్రీడల పతాకావిష్కరణ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారుల నుంచి ప్రముఖులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, వూకంటి గోపాల్ రావు, జెవిఎస్ చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, విజయ బాయ్, యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టియూసి రజాక్, పీతాంబరం, మహిపతి రామలింగం, పెదబాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతుని రాజు చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్:-

తెలంగాణ రాష్ట్ర వ్యాప్త రైతులను రాజులుగా చూడాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులుతుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మలేషియా పర్యటన అనంతరం దమ్మపేట మండల పరిధిలోని గండుగలపల్లి తమ సొంత నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పామాయిల్ సాగు యొక్క మెలకువలను అక్కడి దిగుబడి వివరములు తెలుసుకొనుటకు ప్రపంచంలోనే అత్యధికంగా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించే మలేషియాలో పర్యటించడం పట్ల అక్కడి పామాయిల్ సాగు యొక్క స్థితిగతులను సునాయాసంగా అర్థం చేసుకోగలిగామని వేల ఎకరాల్లో విస్తరింపబడిన పామాయిల్ సాగును స్వయంగా వీక్షించామని మలేషియా దేశంలోనే పామాయిల్ సాగు అధికంగా చేస్తున్నారని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొంది అక్కడి రైతులు చాలా ఆనందంగా ఉన్నారనిఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్, మరియు వ్యవసాయ శాఖ మంత్రులను కలిసి ఆయిల్ ఫామ్ యొక్క సాగు సాంకేతిక మరియు తయారీ విధానం వారి ద్వారా స్వయంగా తెలుసుకున్నామని,అక్కడి విధానాలు చాలా సులువుగా ఉన్నాయని, తెలంగాణ, మలేషియా మధ్య వాణిజ్య రవాణా వివరాలు గురించి చర్చించామని తెలంగాణ రాష్ట్రంలో 31 జిల్లాలకు ఆయిల్ ఫామ్ సాగు అనుమతులు ఉన్నాయని, తక్కువ ఎత్తు, కురస ఆకు ఎక్కువ దిగుబడి నిచ్చే మొక్కల గురించి మలేషియాలో ఆరా తీశామని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటగా కోకో, ఒక్క, జాజికాయ, మిరియం సాగుకు అనుకూలంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలో ఈ రకాల అంతర్ పంటలు వేసిన వారికి ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. మన దేశవ్యాప్తంగా ప్రతి ఏటా లక్ష కోట్లకు పైగా వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నామని ఇప్పటినుండి 70 లక్షల ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తే మనం ఇతర దేశాల నుండి ఆయిల్ ను దిగుమతి చేసుకునే అవసరం ఉండదని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆయిల్ ఫామ్స్ గురించి తాను అధ్యయనం చేసినటువంటి ప్రతి మెలకువను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ రైతులకు తెలియపరుస్తానని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొందొచ్చని, మెలకువలు సక్రమంగా వినియోగించుకోగలిగితే తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు రాజు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను ఆయిల్ ఫామ్ హబ్బుగా మారుస్తానని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకొని జీవించేలా చేస్తామని ఆయన రైతులకు శుభవార్త తెలియజేశారు.

## వడ్ల తూకంలో ఒక్కగ్రామ్ ఎక్కువ పెట్టినా చర్యలు తప్పవు ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

కటింగ్ లేకుండా కొనుగోళ్ళు చేయాలని తుకంలో 41 కిలో తప్ప ఒక్క గ్రామ్ ఎక్కువ పెట్టిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వడ్ల కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సూచించారు.

ఓదెల మండలంలోని గుండ్లపల్లి కనగర్తి పిట్టల ఎల్లయ్య పల్లె మడక చానగొండ జీలకుంట భీమరపల్లి గ్రామాలలో ఐకెపి మరియు సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం మనీ వడ్ల కటింగ్ లేకుండా కొనుగోలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ అని 41 కిలో తప్ప ఒక్క గ్రామ్ ఎక్కువ పెట్టిన చర్యలు తప్పవని అన్నారు అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు మిల్లలతో సంబంధం లేదని రైతులకు వెంటనే ధాన్యం కాంట ఆయన తర్వాత ట్రాక్ సిట్ ఇవ్వాలని ట్రక్ సిట్ ఇచ్చిన తర్వాత ధాన్యానికి రైతుకు ఎలాంటి సంబంధం లేదని అది చూసుకోవాల్సిన బాధ్యత రైస్ మిల్లర్లది సంబంధిత సెంటర్లదే అని అన్నారు ఏదైనా ఇబ్బంది ఏర్పడితే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు రైతులకు అన్యాయం చేయాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అదేవిధంగా రైతులకు సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇవ్వడంలో ఎలాంటి సందేహం వద్దని కొంతమంది బ్రోకర్ల మాట విని రైతులు ఆగం కావద్దని తప్పకుండా ఇది రైతు ప్రభుత్వం 500 బోనస్ ఇచ్చి తీరుతామని భరోసా కల్పించారు గత ప్రభుత్వం హయంలో రైతులకు జరిగిన అన్యాయం తనను ఎంతగానో కలిసి వేసిందని రైతులను ఆదుకోవడమే తన జీవిత లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి .సింగిల్ విండో చైర్మన్. ఆళ్ల సుమన్ రెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య ఏపీఎం లత మంగేశ్వరి వ్యవసాయ మండల అధికారి భాస్కర్ అంజిరెడ్డి నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ కోట సత్యనారాయణ రెడ్డి పిట్టల రవికుమార్ యాదగిరి సమ్మయ్య సింగిల్ విండో డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్ కొట్టే దేవేందర్ కట్కూరి కవిత సమ్మిరెడ్డి మాజీ సర్పంచులు పడాల రాజు కంకణాల భాస్కర్ రెడ్డి రెడ్డి రజనీకాంత్ అంబాల కొమురయ్య రాగిడి రవీందర్ రెడ్డి నోముల సాగర్ రెడ్డి కొబ్బరి రాజయ్య ముప్పాల శంకర్ తోపాటు వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

## మా మా వృద్ధాశ్రమంలో వైద్య చికిత్సలు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో నేత్రాలకు సంబంధించిన వైద్య చికిత్సలు మరియు పంటికి సంబంధించిన చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు మొత్తం 25 మందికి పరీక్షలు చేయగా 6 గురికి కంటి అద్దాలు 4 గురికి కంటి ఆపరేషన్లు 5 గురికి పంటి చికిత్సలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్,.నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్,డెంటల్ డాక్టర్ సారా.లింగన్నపేట వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి డాక్టర్ అఖిల్.సిహెచ్ఓ రమేష్.ఏఎన్ఎం విజయ.ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి.. ... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28( అక్షరంన్యూస్)

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, డా. పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్. శ్యామ్ కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50 శాతం వైకల్యం ఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్ లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని, తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్.ఓ.సి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7 రోజులలో రిపోర్ట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు.

చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన వెగ్గళం సాహితీ తాను బీటెక్ పాస్ అయ్యానని, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్ అసిస్టెంట్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు.

వైరా మండలానికి చెందిన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఎర్రుపాలెం మండలం సఖినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తు తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చిట్టచివరి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు అందించాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...



జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్...

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. జిల్లాలో విద్య, వైద్య పరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న భోజనం, అధికారుల పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం, ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు.

## మొగడం పల్లి లో షార్ట్ సర్క్యూట్ తో వైన్స్ షాప్ దగ్ధం



సంగారెడ్డి / జహీరాబాద్ / అక్టోబర్ 28 / అక్షరం న్యూస్: -

మొగుడంపల్లి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున 7 గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి మద్యం దుకాణం దగ్ధం అయింది. దుకాణంలోని రిఫ్రిజిరేటర్ లో తలెత్తిన షార్ట్ సర్క్యూట్ కారణంగా దట్టమైన పొగలు వ్యాపించి మంటలు చెలరేగడంతో మద్యం సీసాలు కాలి బూడిద అయ్యాయి. దట్టమైన పొగలు గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చేలోగా భారీగా మంటలు చెలరేగి దుకాణం మొత్తం కాలిపోయింది. ఘటన విషయం తెలుసుకున్న ఎక్సైజ్, ఫైర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మంటలని ఆర్పేశారు. అగ్నిప్రమాదం లో ఫర్నిచర్, ఫ్రిజ్ తో పాటు దుకాణంలోని మద్యం కాలి పోయాయి.

## రాష్ట్ర మంత్రి తుమ్మల చేతుల మీదుగా ఘనంగా సూర్య పత్రిక 18వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు చేతుల మీదుగా సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచిగా సోమవారం దమ్మపేట మండల సూర్య విలేఖరి షేక్ దస్తగీర్ సమక్షంలోవిడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా వార్తలు రాయడంలో నిజాయితీగా వ్యవహరించే వ్యక్తి దస్తగీర్ అని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు రావు గంగాధర్ రావు,ఎర్ర వసంతరావు, పట్వారి గూడెం మాజీ సర్పంచ్ కొయ్యల అచ్యుతరావు, కోటగిరి సత్యంబాబు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేట మండల వ్యాప్తంగా పొంగులేటి జన్మదిన వేడుకలు....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ :-

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల వ్యాప్తంగా పొంగులేటి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలలో భాగంగా దమ్మపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ మందలపల్లి లోని తమ ఆఫీసు వద్ద భారీ కేకును కట్ చేసి పొంగులేటి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అశ్వరావుపేట మండల కేంద్రంలో గల అమ్మ సేవాసదనం వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదానం చేసి, వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు, దిండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్వత నేను వరప్రసాద్ మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు రాజకీయ దిక్సూచి, రాజకీయ అపరచానిక్యుడు పొంగులేటి సీనన్న జన్మదిన వేడుకలు తమ చేతుల మీదుగా జరపడం ఎంతో ఆనందకరమైన విషయమని తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకలలో అధిక సంఖ్యలోపొంగులేటి అభిమానులే కాక మండల కాంగ్రెస్ నాయకులు సాయిల నరసింహారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతలచెరువు పెద్ద వెంకన్న, వెలగల వెంకటేశ్వరరావు, సొగసాని శ్రీధర్, రొయ్యల కుమార్, మోరంపూడి నాగేశ్వరరావు, ఎస్కే రఫీ తదితరులు పాల్గొన్నారు. ఇదే క్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పోరాట యోధుడు రాష్ట్ర ఉత్తమ సేవా అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పొంగిలేటి జన్మదిన సందర్భంగా చికిత్స పొందుతున్నటువంటి రోగులకు పాలు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముళ్ళపూడి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అటువంటి వేడుకలు తమ చేతుల మీదుగా జరగడం చాలా ఆనందదాయకమని శీనన్నకు మండల వ్యాప్తంగా జన్మదిన వేడుకలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాకా రమేష్, తంగేళ్ల విశ్వనాథం, తామ ఆదినారాయణ, కొనకళ్ళ భద్ర రావు, కురసం వెంకటేష్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ గోళ్ల భూపతి రావు కు సర్దార్ వల్లభాయ్ పటేల్ పురస్కారం...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : ఈ రోజు హైదరాబాద్ నగరం లోని కళా సంగీత నాట్య వేదిక త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి నందు స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు భారత ప్రధమ హోం మంత్రి ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి సందర్భంగా సింధు ఆర్ట్స్ అకాడమీ హోప్ సేవా సంస్థ హైదరాబాదు వారి ఆద్వర్యంలో జరిగిన కార్ర్యమంలో ప్రముఖ పర్యావరణ ప్రేమికులు హరితోత్సవ రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టరు గోళ్ల భూపతి రావు కు వారు చేసిన సేవలు గ్రీన్ భద్రాద్రి లయన్స్ క్లబ్ మరియు ఇతర సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని డా.గోళ్ల భూపతి రావు కు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం 2024 ను ప్రముఖుల సమక్షంలో అధ్యక్షుడు , ధైద వెంకన్న, శ్రీమతి సుజాత, డా. శాంత భాయి, శ్రీమతి డా. రేవతి, గౌరవ అధ్యక్షుడు ఖాన్ ల ద్వారా ప్రదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతు భవిష్యతు లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి అందరి సహకారం సలహాలు తీసుకుని ముందుకు వెళతామని మరియు మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు గౌరవ అధ్యక్షుడు గ్రీన్ భద్రాద్రి.

## సిద్ధులు మాస్టర్ ని పరామర్శించిన సిపిఐఎం బృందం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28 /అక్షరం న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పనసిద్ధులు మాస్టర్ ని సోమవారం సిపిఐఎం భద్రాచలం బృందం ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు భద్రాచలం ఏజెన్సీలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన సిద్ధులు మాస్టారు ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. సిద్ధులు మాస్టారు పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ఓపక్క విద్యారంగానికి పరోక్షంగా సేవలు అందిస్తూనే ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు. ప్రమాదవశాత్తు పడి విశ్రాంతి తీసుకుంటున్న సిద్ధులు మాస్టర్ వీలైన త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని సిద్ధులు మాస్టారు యొక్క అనుభవాలు నేటితరం యువతకి విద్యార్థులకు తెలియజేస్తూ వారిని సక్రమార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని మచ్చ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిననీ పురస్కరించుకొని భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో స్థానిక కారుణ్య అనాధ బాల బాలికల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముందుగా పిల్లలందరి కేరింతల నడుమ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు బర్త్డే కేకును కట్ చేసి శ్రీనివాస్ రెడ్డి కిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం కాంగ్రెస్ నాయకులందరూ కలిసి పిల్లలందరి కోసం సిద్ధం చేసి ఉంచిన భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.ప్రజల మనిషి, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు మన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన స్ఫూర్తితో వారి అభిమానులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని, ముందు ముందు కూడా ఇంకా ఎన్నోఆ కార్యక్రమాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అభిమానులు సిద్ధంగా ఉన్నారని, భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులు శ్రీనివాసరెడ్డి కి వారి కుటుంబానికి తోడు ఉండి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాం అనీవారు మాట్లాడారు.ఈ అన్నదాన కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, భద్రాచలం హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఆర్ జి సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్,భూక్యా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలి

**- బీజేఎంసీ కమీషనర్ బీ.శరత్ చంద్ర**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 10, 11, 12 వ డివిజన్లలో తడి పొడి చెత్త సేకరణను పరిశీలించారు. అంతేకాకుండా స్వీపింగ్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారిశుద్ధ్య నిర్వాహణ చేపడుతున్నామన్నారు. పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రజల నుంచి స్పందనను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు జగన్, యాదగిరి, తౌఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన తల్లాడ కాంగ్రెస్ నేతలు..

మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురామిరెడ్డికి ఘన సన్మానం..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు శనివారం హైదరాబాదులోని సెక్రెటరీయట్ లో

మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి వారు స్వీట్లు తినిపించారు. అనంతరం మంత్రి పొంగులేటితో పాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాంరెడ్డిని శాలువాలు పూలదండలతో సన్మానించి సత్కరించారు. పొంగులేటి వారిని పేరుపేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నేతలు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్ ఎర్రి నరసింహారావు, దుండేటి కేశవరెడ్డి, బానోతు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి జన్మదినోత్సవంలో పాల్గొన్న ఎంపీ రఘురాం రెడ్డి..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార

శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవ%శీ%లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేత కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమ%శీ% కోసం నిరంతరం పరితపించే నేత అని, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

**మాజీ ఎంపీ సీతారామ నాయక్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం నమోదు మరియు ఇతర విషయాలకు సంబంధించిన ప్రెస్- మీట్ మధ్యాహ్నం సోమవారం స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా నివాసం వద్ద నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారామ నాయక్ మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నవంబరు 5 వరకు నిర్వహించ బడుతుందని, అప్పటిలోపు విజయవంతంగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయవలసిన బాధ్యత బీజేపీ కార్యకర్తలమైన మన ఆందరిపైన ఉంది అని, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు త్వరలో ఎయిర్ పోర్ట్ రానున్నదని తెలిపారు.జిల్లా సభ్యత్వం ఇన్చార్జీ శ్రీ వర్దన్ రెడ్డి, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భద్రాచలం ఏజెన్సీ ఏరియా అయినా కానీ, ఫోన్ సిగ్నల్స్ సరిగ్గా లేకపోయినా కానీ దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అభినందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ ఇన్ చార్జ్ రాజేష్, భద్రాచలం సభ్యత్వం ఇన్చార్జి కుంజా ధర్మ, సీనియర్ నాయకులు త్రిపాటి జనార్ధన్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, మండల ప్రధాన కార్యదర్శులు ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్ పాల్గొన్నారు.

## పశు గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి...... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**21వ అఖిల భారత పశుగణన వివరాల నమోదు**

**గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..**



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిల భారత పశు గణన 2024 గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకమని, పశు గణనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి పశు గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, డిఆర్వో రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణ, డ్రగ్స్ నివారణలో యువత పాత్ర కీలకం




– రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, టీఎస్ న్యాబ్ డీఎస్పీ సుభీరామిరెడ్డిలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : డ్రగ్స్ నివారణలో యువత పాత్ర ఎంతో కీలకమని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, టీఎస్ న్యాబ్ డీఎస్పీ సుభీరామిరెడ్డిలు అన్నారు. సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మహవీర్ కళాశాలలో డ్రగ్స్ అవగాహన, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి పౌరుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ నివారణకు సైతం విద్యార్థులు దూరదృష్టితో దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, ట్రాఫిక్ వంటి నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా అనుమానాలు ఉంటే యువత నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్, టీటీఐ సిబ్బంది,

సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు రేపే తుది గడువు...... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



172 సీట్లకు గాను సోమవారం నాటికి 25 సీట్లు ఖాళీ.. అదనపు కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు రేపే (అక్టోబర్ 30) తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రాంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సోమవారం నాటికి 172 సీట్లలో 147 సీట్లు భర్తీ కాగా, 25 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.

10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ % డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం %జూం://ఙ్ట్.వశ్రీఖఅస్త్రుఉు.ద్రశీజ.ఱఅ% ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రుణమాఫీని తక్షణం అమలు చేయండి...

- రీ షెడ్యూల్ కాని రుణాలకు మాఫీ వర్తింపజేయాలి..
- ఖరీఫ్ సహా రైతు భరోసాను విడుదల చేయాలి..
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు
- సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా..
- కలెక్టరు వినతి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం: రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాత్సర్యం చేయడమే కాకుండా దాటవేత ధోరణిని అవలంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రుణమాఫీ విషయంలో గందరగోళం నెలకొందని లక్ష లోపు రుణమున్న రైతులకు కూడా మాఫీ వర్తించలేదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో -రైతుల రుణమాఫీని తక్షణం పూర్తి చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ "ఇచ్చిందని కాని ఆ హామీని అమలు చేయడంలో విఫలం చెందుతుందన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు రుణమాఫీ -విషయంలో వాయిదాలు వేస్తూ రావడం రైతులను ఆవేదనకు గురి చేస్తుందన హేమంతరావు తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు వాస్తవ -పరిస్థితులకు భిన్నంగా ఉందని, రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తయి నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో -రుణమాఫీ జమ కాలేదన్నారు. 2018కు ముందు రుణం తీసుకుని రీ షెడ్యూల్ కాని రుణాలకు కూడా మాఫీ వర్తింపజేయాలని ప్రకృతి -వైపరీత్యాలు, వ్యవసాయంలో నష్టాల కారణంగా వ్యవసాయ రుణాలను చెల్లించలేకపోయారని వీటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా విషయంలో ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని వర్షాకాలం పంటకు సంబంధించి భరోసా ఇవ్వకపోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వానాకాలం యాసంగి పంటలకు కూడా రైతు భరోసాను అమలు చేయాలని ఆయన కోరారు. సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ను వర్తింపజేస్తున్నారని అలా కాకుండా దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు, పంటల బీమా, రైతు బీమాను పకడ్బందీగా =అమలు చేయాలని పంటల బీమా లేని కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు అపార నష్టం వాటిల్లిందని రైతులు కోలుకోలేనివిధంగా - దెబ్బతిన్నారని అదే బీమా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. రుణమాఫీని తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని -లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని -వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి దాసురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి "గోవిందరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, రామ్మూర్తి, ఏపూరి రవీంద్రబాబు, యడ్లపల్లి శంకరయ్య, నానబాల రామకృష్ణ, రమేష్, పుచ్చకాయల సుధాకర్, వెంకట నర్సయ్య, కూచిపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కక్షపూరితమైన పరిపాలన సాగుతుంది పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ :తెలంగాణలో కక్షపూరితమైన పరిపాలన సాగుతుంది. కచ్చితంగా తెలంగాణలో 100 శాతం ఉప ఎన్నిక వస్తుంది.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వదిలి వేసి విదేశీ పర్యటనలో మంత్రులు.. కుటుంబ సభ్యులు దావత్ చేసుకుంటే రేవు పార్టీగా చిత్రీకరించడం హాస్యాస్పదం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కితే అంత అంతకు ముందుకు పోతాం .పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు..భద్రాచలం: పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బారాస జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణలో కక్షపూరితమైన వాతావరణం కొనసాగుతుందని రాష్ట్రంలో ప్రజా పాలన గాలికి వదిలేసి విదేశీ టూర్ ద్వారా ప్రజల సొమ్మును ఆగం చేస్తున్నారని కచ్చితంగా తెలంగాణలో 100శాతం ఉప ఎన్నిక వస్తుందని ప్రజలు ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు..అమలు గాని హామీలతో ఆరు గ్యారెంటీలతో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాలం వెలదీస్తున్న తప్ప హామీలు అమలు కావడం లేదని అన్నారు.. రాష్ట్రంలో ఏ వర్గం అయినా ప్రశాంతంగా ఉందా అని ప్రశ్నించారు విద్యార్థులకు ఉద్యోగస్తులు ఆఖరికి పోలీస్ ఉద్యోగస్తులు కూడా రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తున్నారంటే ప్రజా పాలన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.. భవిష్యత్తు టిఆర్ఎస్ దేనిని కార్యకర్తలు ఎవర ఆధార్ పడకుండా ముందుకు సాగాలని పాలక ప్రభుత్వాలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే అంతకంతకు ముందుకు పోతామని రేగ కాంతారావు స్పష్టం చేశారు.. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ నాయకులు మానే రామకృష్ణ. చర్ల మండల పార్టీ అధ్యక్షులు సోయం రాజారావు. సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు. ఆకోజు సునీల్ కుమార్. కణితిరాముడు. కోలరాజు. రేసు లక్ష్మి. రామ్ రెడ్డి. గుంజ ఏడుకొండలు . కాపుల సూరిబాబు. భక్తుల నరసింహులు .అయినాల రామకృష్ణ . అంబటికర్ర కృష్ణ. చిట్టి మల్ల అనిల్.కుమార్. కొలిపాక శివ . రాఘవ. ప్రకాష్. పూజల లక్ష్మి. సీతామహాలక్ష్మి. ప్రియాంక. నాగరాజు రాణి. కీసర యువరాజు. గుంజ బాబు. తదితరులు ఉన్నారు

## ఏజేన్సీ డిఎస్సీ నిర్వాహించాలి ఆదివాసి విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ :ఐటీడీఏ కేంద్రంగా ఆదివాసి విద్యార్థి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కన్వీనర్ ఇరప ప్రకాష్ దోర మాట్లాడుతూ ఐ.టి.డీ.ఏ ల( భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూర్, మన్ననూర్ ) పరిధిలోని ఏజెన్సీ డీఎస్సీ తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది. డిసెంబర్ 9న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాను ఆదివాసీ నిరుద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఐ.టి. డి. ఎ పరిధిలో ఏజెన్సీ డీఎస్సీ ఉండేది, ప్రస్తుతం జనరల్ డిఎస్సి వల్ల ఆదివాసులు తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఐదో షెడ్యూల్ ఏరియా ఆదివాసి చట్టాలని పరిగణలో తీసుకొని ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థుల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని, ఆదివాసుల అవిద్య, అమాయకత్వం, జీవన విధానాన్ని, పరిగణలోకి తీసుకొని ఆదివాసి నిరుద్యోగ అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇరప. ప్రకాష్ దొర, ఆదివాసుల సర్పంచ్ ల సంఘం కన్వీనర్ పడిగ ప్రశాంత్ దొర, భద్రాచలం ఆదివాసి సమితి అధ్యాక్షులు పూనెం. కృష్ణ దొర, ముఖ్య సలహదారులు పూనెం. వీరభద్రం దొర, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది...

## ఆర్ఎంసీ ప్లాంట్ ను తక్షణమే క్లోజ్ చేయించాలని ఎమ్మెల్యేను కోరిన స్థానికులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్ఎంసీ ప్లాంట్ తక్షణమే క్లోజ్ చేసేలా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ ను హాల్ మార్క్ విసినియా, హై హోమ్ అవతార్ ల కాలనీవాసులు కోరారు. ఈ మేరకు ఆయా కాలనీలవాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు స్థానికంగా ఆర్ఎంసీ ప్లాంట్ సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు వివరించారు. అలాగే స్థానిక రోడ్డు నిర్మాణం, మై హోమ్ అవతార్ జంక్షన్ లో సిగ్నల్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, కౌన్సిలర్ రామకృష్ణా రెడ్డి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీ నెమలినగర్ ఇందిరమ్మ కాలనీలలో సమస్యలను పరిష్కరించాలి

– బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కరించేందుకు బీఆర్ ఎస్ పార్టీ కష్టపడి పని చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. సమస్యల పరిష్కారంలో వైఫల్యాన్ని చూపడం బాధకరమన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గుట్టమీది నరేందర్, గోరికంటి విఠల్ ల ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెమలి నగర్, ఇందిరమ్మ కాలనీలను పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. దశాబ్ద కాలంగా అతీ గతీ లేని రహదారుల్లో ఉన్న కొన్నింటిలో ఎక్కడ చూసినా రోడ్లను త్రవ్వి, తిరిగి రోడ్ల మరమ్మత్తులు చేయకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, ప్రయాణికులు రాత్రుళ్లు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ విషయం పలుమార్లు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పలు పత్రికలలో ప్రచురించినప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. ఇక్కడ ఒక మంచినీటి రిజర్వాయర్ కట్టవలసి ఉండగా ఇంతవరకు ఏ రకమైన పనులు చేపట్టక పోవడం విచారకరం. బోర్లలో నీరు అందక పైపుల ద్వారా చాలిచాలని నీళ్ళు అందించడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా చోట్ల ప్రమాదకరంగా ఎలక్ట్రికల్ వైర్లు కిందికి వేలాడడం, ట్రాన్స్ఫార్మర్లు సరియైన మరమ్మతులు లేని కారణంగా ప్రజలు తమ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని పూట గడుపుతున్నారని, హాని కలిగించే విధంగా ఇందిరమ్మ కాలనీ ముఖ ద్వారం వద్ద ఒక ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు మీద ఉన్న కారణంగా ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారడమే కాకుండా ఆక్సిడెంట్లకు అవకాశం కల్పించే విధంగా ఉందన్నారు. చాలా చోట్ల డ్రైనేజీ పొంగిపొర్లి ఇప్పటికే అధ్వానంగా ఉన్న రోడ్లలో మురుగు, చెత్త పేరుకొని ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని, నామమాత్రంగా సంవత్సరం క్రితం నిర్మితమైన బస్తీ దవాఖానా ప్రజల అందుబాటులోకి రాకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. పేద వర్గానికి చెందిన ప్రజానీకం ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో మున్సిపాలిటీ అధికారులు శ్రద్ధ వహించక పోవడం వల్ల ఈ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందన్నారు. ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఇళ్లకు చాలా కాలంగా కనీస మరమ్మత్తులు లేక బిల్డింగులు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సిడిఎంఏ అధికారులు ఒకసారి పర్యటించి కనీస వసతులను కల్పించాలన్నారు. త్వరలో మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, సిడిఎంఎ అధికారులను కలిసి ఇందిరమ్మ కాలనీ, నెమలి నగర్ వాసుల సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, కౌన్సిలర్ నవీన్, మల్లేష్,ఉపేంద్రనాథ్ రెడ్డి, జి. నరేందర్, ప్రకాష్, అందె లక్ష్మణరావు, రామ్ సుబ్బారెడ్డి, ఖలీమ్, షేక్ ఆరిఫ్, సంఘం శ్రీకాంత్, దిలీప్, భానుచందర్, లక్ష్మయ్య, యాలాల కిరణ్, బొడ్డు శ్రీధర్, బాలాజీ, కృపాకర్ తదితరులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం

.... రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

లిలిఅస్వస్థతకు గురైన కే.జి.బీ.వి విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ -28: అక్షరం న్యూస్బీ

కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు.

లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు.

బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు.

ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.

53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609